నీలగిరి వార్త

మన కోసం మన వార్త

03

సోమవారం

24.11.2025


## మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వజ్రేష్ యాదవ్ కి శుభాకాంక్షలు తెలిపిన నర్సారెడ్డి భూపతి రెడ్డి

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా నూతన అధ్యక్షులుగా నియమితులైన వజ్రేశ్ యాదవ్ ని మర్యాదపూర్వకంగా కలిసి న మాజీ టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి వారికి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా భూపతి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడంలో వజ్రేష్ యాదవ్ గారికి మా సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలియపరిచారు.ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, కొంపల్లి మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, జిల్లా లేబర్ సెల్ అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, సీనియర్ నాయకులు ముత్యం రెడ్డి, మల్లేష్ యాదవ్, మాజీ కో ఆప్షన్ సభ్యులు షేక్ ఇబ్రహీం, రాష్ట్ర జాయింట్ కోఆర్డినేటర్ ఒబిసి డిపార్ట్మెంట్ భరత్ గౌడ్, అంజి ముదిరాజ్, శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.



## 40 సంవత్సరాల రాజకీయ అనుభవం ఉన్న నాయకుడు:

కైలాసు శ్రీనివాస్ రావు కచ్చితంగా కార్పొరేషన్ చైర్మన్ ఇవ్వాలి వలపిశెట్టి భాస్కర్ గుప్త.

**నీలగిరి వార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి:ది**



కామారెడ్డి సీనియర్ కాంగ్రెస్ నాయకులు మాజీ డిసిసి ప్రెసిడెంట్ కైలాస్ శ్రీనివాస్ రావు పదవి కాలం ముగిసిన సందర్భంగా కామారెడ్డి కీలక వైశ్య నాయకులు ప్రభుత్వానికి తమ వినతిని నివసిస్తున్నారు. కైలాస్ శ్రీనివాసరావు గత 40 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలందిస్తున్నారని కష్టకాలంలో పార్టీకి వెన్నంటి ఉన్నాడని ఇతర పార్టీ వాళ్లు నయాన భయాన ప్రలోభాలు చూపిన గాని పార్టీ మారకుండా పార్టీని మరియు పార్టీ అభివృద్ధికి పునరంకితమై పనిచేశాడని. అలాంటి నాయకునికి ఇప్పటివరకు కా ర్పొరేషన్ చైర్మన్ రాలేదని కామారెడ్డి వైశ్య ప్రముఖులు వినతులు తెలియజేస్తున్నారు. కామారెడ్డి పట్టణ వైశ్య సంఘం పిఆర్ఓ మరియు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వలపిశెట్టి భాస్కర్ గుప్తా మాట్లాడుతూ కైలాసు శ్రీనివాసరావుకు కార్పొరేషన్ చైర్మన్ పదవి ఇవ్వాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కు, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ కి విజ్ఞప్తి చేశాడు.

## సజ్జనపల్లి గ్రామంలో ఇందిరా మహిళాశక్తి కార్యక్రమం

మహిళలకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాందాస్ రాజేశ్వర్ గౌడ్

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:**

సజ్జనపల్లి స్వయం సహాయక సంఘాల మహిళలకి ఇందిరమ్మ చీరలను పంపించి చేయడం జరిగినది అని ఎల్లారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి రాందాస్ రాజేశ్వర్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రతి ఆడ బిడ్డలకు ఇందిరమ్మ చీరలు వారి ఇంటీ ఇంటీకి వెళ్లి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సజ్జనపల్లీ కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు కిష్టయ్య, వెంకట్ గౌడ్, భాగ్య లక్ష్మి, సిద్ధిరములు, సాయిలు, పర్వయ్య, మైసయ్య, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## ఎల్లారెడ్డి నియోజకవర్గం భక్తిపారవశ్యం

గుర్జాల్ హనుమాన్ శక్తిపీఠంలో డా. పైడి ఎల్లారెడ్డి ప్రత్యేక పూజలు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి పప్రతినిధి**

ఎల్లారెడ్డి నియోజకవర్గంలో పర్యటించిన డా. పైడి ఎల్లారెడ్డికి గాంధారి మండలం, గుర్జాల్ గ్రామ ప్రజలు అపూర్వ స్వాగతం పలికారు.భక్తి శ్రద్ధల నడుమ, గ్రామ ప్రజల ప్రత్యేక ఆహ్వానం మేరకు గుర్జాల్‌లోని ప్రసిద్ధ హనుమాన్ మందిరం దేవాలయాన్ని డా. ఎల్లారెడ్డి సందర్శించారు. ఆలయ ప్రాంగణంలో భగవంతుని దివ్యానుగ్రహం కోసం ప్రత్యేక పూజా కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు.అనంతరం, గుర్జాల్ గ్రామస్తుల ప్రేమాభిమానాలకు నిదర్శనంగా, గ్రామ పెద్దలు, యువత కలిసి డా. పైడి ఎల్లారెడ్డిని ఘనంగా సన్మానించారు. ఆయన ప్రజాసేవను అభినందిస్తూ శాలువాతో సత్కరించి, వారి కృతజ్ఞతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిపై చర్చ జరిగింది.



# నల్లగొండ కాంగ్రెస్ లో అసమ్మతి రాజేసిన

# డీసీసీ అధ్యక్షుల ఎంపిక





**డీసీసీఅధ్యక్షపదవిఆశించి భంగపడ్డ కాంగ్రెస్ నాయకుల అసహనం**

**మా నాన్న ఎమ్మెల్యేనో? ఎంపీనో అయితే నాకు పదవి వచ్చేదేమో?**

**నా భుజం మీద చేయివేసిన సీఎం రేవంత్ రెడ్డి నా గొంతు కోశారు**

**కాంగ్రెస్ పార్టీ లో తిడితేనే పదవులు వస్తాయేమో?గుమ్మల మోహన్ రెడ్డి**

**30 సంవత్సరాలుగాపార్టీనికాపాడుకుంటూ వస్తున్నన్యాయందక్కలేదు**

**అధ్యక్షపదవి ఆశించి నిరాశకుగురైన పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆవేదన**

**చెన్నూరి అన్వేషి**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

డీసీసీ అధ్యక్షుల ఎంపిక వ్యవహారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి జ్వాలలు రగిలిస్తుంది. నల్లగొండ డీసీసీ అధ్యక్ష పదవిని ఆశించి భంగపడిన కాంగ్రెస్ నాయకులు డీసీసీ అధ్యక్షుడు గా నియామకంపై సీనియరు కాంగ్రెస్ నేతలు భగ్గుమంటున్నారు 30 సంవత్సరాలుగా పార్టీనికాపాడుకుంటూ వస్తున్న న్యాయం దక్కలేదుడీసీసీ అధ్యక్షుల ఎంపిక వ్యవహారం ఉమ్మడి నల్లగొండ జిల్లా కాంగ్రెస్ పార్టీలో అసమ్మతి జ్వాలలు రగిలిస్తుంది. నల్లగొండ డీసీసీ అధ్యక్ష పదవిని ఆశించి భంగపడిన కాంగ్రెస్ నాయకులు గుమ్మల మోహన్ రెడ్డి పార్టీ నిర్ణయంపై తన అసహనం వెళ్లగక్కారు. 30 సంవత్సరాలుగా భువనగిరి మున్సిపాలిటీలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీని కాపాడుకుంటూ వస్తున్న నాకు న్యాయం దక్కలేదంటూ యాదాద్రి భువనగిరి డీసీసీ అధ్యక్ష పదవి ఆశించి నిరాశకు గురైన పీసీసీ ప్రధాన కార్యదర్శి, భువనగిరి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోత్నక్ ప్రమోద్ కుమార్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో వారిద్దరూ కూడా మీడియా ముందు తమ అసమ్మతిని వ్యక్తం చేశారు.

**కాంగ్రెస్ పార్టీ లో తిడితేనే పదవులు వస్తాయేమో? గుమ్మల**

నల్లగొండలో ఆదివారం మీడియా సమావేశం నిర్వహించిన గుమ్మల మోహన్ రెడ్డి కాంగ్రెస్ లో తిడితేనే పదవులు వస్తాయేమోనని డీసీసీ అధ్యక్షుడి ఎంపికలో పార్టీ వైఖరిపై సెటైర్లు వేశారు. డీసీసీ అధ్యక్ష పదవి అడిగిన ప్రతిసారి నా కులం నాకు అడ్డంకిగా మారిందని అలాగే మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అనుచరుడు కావడం కూడా నాకు అవరోధంగా తయారైందన్నారు. కాంగ్రెస్ పార్టీలో వార్డు మెంబెర్ కాకున్నా డీసీసీ అధ్యక్షుడు కావచ్చని నా సీనియారిటీ నా సర్వీస్ ఎందుకు పనికిరాలేదని వాపోయారు. మా నాన్న ఎమ్మెల్యేనో, ఎంపీనో అయితే నాకు ఎమ్మెల్యే పదవి వచ్చేదని, రెడ్డి కులం డీసీసీ కి అడ్డయితే దీనిపై అధిష్టానం విజ్ఞతకే ఆ నిర్ణయాన్ని వదిలేస్తున్నానన్నారు. జిల్లాలోని మెజార్టీ నియోజకవర్గాల నుంచి నా పేరు





డీసీసీ అధ్యక్ష పదవికి ప్రతిపాదించారని, అధిష్టానం మాత్రం కులం పేరు చెప్పి అడ్డుకుందని, గత రెండు ఏళ్లుగా కాంగ్రెస్ లో వలస నాయకులకే పెద్ద పీట వేశారని అసంతృప్తి వ్యక్తం చేశారు.

**భుజం మీద చేయి వేసి సీఎంరేవంత్ రెడ్డి నా గొంతు కోశారు**

భుజం మీద చేయి వేసి సీఎం రేవంత్ రెడ్డి నా గొంతు కోశారు అని ఆరోపించారు. సీఎం రేవంత్ కు దగ్గర ఉన్న పటేల్ రమేష్ రెడ్డికి పర్యాటక కార్పొరేషన్ పదవి వచ్చిందని, రేవంత్ కు దగ్గరగా ఉన్న చామల కిరణ్ కుమార్ రెడ్డి, రఘువీర్ రెడ్డి ఇద్దరు ఎంపీ లు అయ్యారని గుర్తు చేశారు. రేవంత్ వెంట తిరిగితే నాకు ఎమ్మెల్యే, ఎంపీ పదవి వచ్చేదన్నారు. రేవంత్ రెడ్డి, భట్టి విక్రమార్క ఇద్దరికీ చెపుతున్నాం పార్టీకి నష్టం చేసే వాళ్ళను వెంట తిప్పుకుంటే ఎట్టి పరిస్థితుల్లో ఒప్పుకోబోమని గుమ్మలు హెచ్చరించారు. కాంగ్రెస్ కండువా కప్పుకొని ఇతర పార్టీ కొన్ని గుంట నక్కలు ఉన్నాయని ఆరోపించారు. పార్టీ లైన్ దాట కుండా పని చేయడం కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నాకు నేర్పారని, మంత్రి కోమటిరెడ్డి తలుచుకుంటే 24 గంటల్లో నాకు ఆర్టీసీ చైర్మన్ పదవి వస్తుందని..నాకు ఆర్టీసీ చైర్మన్ పదవి ఇవ్వాలని కోరుతున్నానని గుమ్మల తెలిపారు. ఏది ఏమైనా పార్టీ నిర్ణయం మేరకే కట్టుబడి ఉంటానని, భవిష్యత్తు ఏమిటన్నది కాలమే నిర్ణయిస్తుందన్నారు. కొత్త డీసీసీ అధ్యక్షుడు పున్న కైలాష్ తో కలిసి పనిచేస్తామన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని స్పష్టం చేశారు.

# అటాంటి వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వొద్దు

**భారత్ ఫ్యూచర్ సిటీగ్లోబల్ సమ్మిట్ అధికారులకు రేవంత్ రెడ్డి ఆదేశాలుఈ సమ్మిట్ కు పాస్?లు లేకుండా ఎవరినీ ఎంట్రీ చెయవద్దుఈ ఈవెంట్ కు పారిశ్రామిక వేత్తలు, బడా కంపెనీల ప్రతినిధులు శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఏర్పాట్లు**

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబరు 8, 9 తేదీల్లో రెండు రోజులపాటు నిర్వహించే తెలంగాణ రైజింగ్-2047 గ్లోబల్ సమిట్‌కు అంతర్జాతీయ స్థాయిలో ఏర్పాట్లు చేయాలని అధికారులను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు.సమ్మిట్?కు ప్రపంచ వ్యాప్తంగా ప్రతినిధులు హాజరవుతారని, వివిధ దేశాల అంబాసిడర్లు కూడా పాల్గొనే అవకాశం ఉందని అందువల్ల ఇక్కడికి వచ్చే ప్రతినిధులకు ఎలాంటి ఇబ్బందులు రావొద్దని సూచించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలంలోని ఫ్యూచర్ సిటీలో జరుగుతున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను ఇవాళ సీఎం రేవంత్ రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఏర్పాట్లపై రివ్యూ నిర్వహించిన ముఖ్యమంత్రి అధికారులకు కీలక దిశానిర్దేశం చేశారు.

**శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఏర్పాట్లు**

ఈ సమ్మట్ కు పాస్?లు లేకుండా ఎవరు ఎంట్రీ కావడానికి వీలు లేదని, సమ్మిట్?కు సంబంధం లేని వారికి ఎట్టి పరిస్థితుల్లో ఎంట్రీ ఇవ్వకూడదని సీఎం ఆదేశించారు. శాఖల వారీగా పకడ్బందీగా అధికారులకు ఎంట్రీ ఉంటుందని ఏర్పాట్లను తాను ఎప్పటికప్పుడు పరిశీలిస్తానని చెప్పారు. పోలీస్?లు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పార్కింగ్?కు ఇబ్బంది రావొద్దన్నారు. బందో?బస్తుకు వచ్చే పోలీస్



సిబ్బందికి ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించాలని, సమ్మిట్?కు హాజరయ్యే మీడియా?కు తగిన ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు.కాగా, రాష్ట్ర భవిష్యత్ చిత్రపటాన్ని ప్రపంచానికి చాటిచెప్పేలా, అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ సమ్మిట్ నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. ప్రజా ప్రభుత్వం వచ్చి రెండేళ్లు పూర్తవుతున్న సందర్భంగా రెండు రోజుల పాటు ఈ వేడుకలను నిర్వహించనున్నట్టు ఇప్పటికే ప్రభుత్వం ప్రకటించింది. తొలిరోజు రెండేళ్లలో ప్రభుత్వం సాధించిన విజయాలు, స్కీమ్?ల వివరాలను ప్రదర్శించనున్నారు. రెండో రోజు తెంలగాణ రైజింగ్ -2047 విజన్ డాక్యుమెంట్ ను ప్రభుత్వం ఆవిష్కరించనుంది. ఈ ఈవెంట్ కు పారిశ్రామిక వేత్తలు, బడా కంపెనీల ప్రతినిధులు తరలి రానున్న నేపథ్యంలో పకడ్బందీగా ఏర్పాట్లు చేస్తోంది

## ఇందిరమ్మ చీరలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న:

సీనియర్ కాంగ్రెస్ నాయకులు రామ గౌడ్.

మాజీ సర్పంచ్ కే గురు ప్రతాప్.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**



అన్నా సాగర్ గ్రాములు లో మహిళా సోదరీమణులకు ఇంద్రమ్మ చీరల పంపిణీ కార్యక్రమం జరపడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు మహిళా కార్యకర్తలు శాసనసభ్యులు మదన మోహన్ ఆదేశానుసారం పాల్గొనడం జరిగినది వారి ఆదేశానుసారం సోదరీమణులకు ప్రభుత్వ సారెలు మరియు బొట్టు స్వీటు తో పాటు ఇందిరమ్మ చీరలు ఇవ్వడం జరిగినది .ప్రతి మహిళా సోదరీమణులకు మా కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ చీరలను ఇవ్వడం జరుగుతుందని మదన్ మాటగా చెప్పడం జరిగినది. ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ నాయకులు ఈ రామా గౌడ్ ,జై గురు ప్రతాప్, కే కృష్ణారెడ్డి ,అహ్మద్, సాగర్ ,మల్లయ్య మరియు వెలుగు సిసి రమేష్ గౌడ్ ఆంజనేయులు కాంగ్రెస్ కార్యకర్తలు మహిళా సోదరీమణులు పాల్గొనడం జరిగినది.

# డీసీసీ అధ్యక్షుల జాబితా ప్రకటించిన కాంగ్రెస్ అధిష్ఠానం

## జాబితాలో పలువురు ఎమ్మెల్యేలు
## 33జిల్లాల అధ్యక్షుల నియామకం

**(ప్రత్యేకప్రతినిధి నీలగిరివార్త)**

తెలంగాణ రాష్ట్రంలో డీసీసీ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు హైకమాండ్ జాబితాను విడుదల చేసింది. 33జిల్లాలకు అధ్యక్షులను నియమించింది.తెలంగాణ రాష్ట్రంలో డీసీసీ అధ్యక్షులను కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ప్రకటించింది. ఈ మేరకు హైకమాండ్ జాబితాను విడుదల చేసింది. 33జిల్లాలకు అధ్యక్షులను నియమించింది. అన్ని జిల్లాలకు అధ్యక్షులను కాంగ్రెస్ అధిష్టానం ప్రకటించింది. ఇందులో పలువురు ఎమ్మెల్యేలకు కూడా అవకాశం దక్కింది. ఐదుగురు ఎమ్మెల్యేలకు డీసీసీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించింది.

**డీసీసీ అధ్యక్షులుగా నియమితులైన పలువురి వివరాలు**

ఆదిలాబాద్ నరేశ్ జాదవ్, అసిఫాబాద్ ఆత్రం సుగుణ, భద్రాద్రి కొత్తగూడెం తోట దేవి ప్రసన్న,గద్వాల్-ఎం రాజీవ్ రెడ్డి, హన్మకొండ ఇనగాల వెంకట రామిరెడ్డి (కార్పొరేషన్ చైర్మన్), జగిత్యాల - జి.నన్నయ్య, జనగామ- లకత్ ధన్వంతి, జయశంకర్ భూపాలపల్లి బట్టు కరుణాకర్, ఖైరతాబాద్ రోహిత్ ముదిరాజ్,



మహబూబాబాద్ భూక్య ఉమా , నిర్మల్ వెడ్మా బుజు, యాదాద్రి భువనగిరి బీర్లఐలయ్య (ప్రభుత్వ విప్), పెద్దపల్లి రాజ్ ఠాకూర్, నల్లగొండ పున్న కైలాస్ నేత, సూర్యాపేట గుడిపాటి నరసయ్య లను డిసీసీ అధ్యక్షులుగా కాంగ్రెస్ అధిష్ఠానం నియమించింది.

# వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలలో ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు





**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):**

హయత్ నగర్ వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు శనివారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. హయత్ నగర్ పరిసర ప్రాంతాల పేద విద్యార్థులకు నాణ్యమైన ఉచిత విద్యను అందించే ఉద్దేశంతో కట్టా థామస్ సార్ 25 సంవత్సరాల క్రితం వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. లెప్రసీ వ్యాధి అంటేనే చీదరించుకునే రోజుల్లో వారిని అక్కున చేర్చుకొని వారికోసం పెద్ద అంబర్పేట్ మున్సిపాలిటీ పరిధిలోని శాంతినగర్ కాలనీ, పసుమాములలో సొంత ఖర్చులతో ఇండ్లు కట్టించి, వారి పిల్లలకు ఉచిత విద్యను అందించిన గొప్ప వ్యక్తి థామస్ అని కొనియాడారు. వర్డ్ అండ్ డీడ్ జూనియర్ కళాశాల అంటేనే క్రమశిక్షణకు మారుపేరు అని, ఎంతో మంది విద్యార్థినీ విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టిన యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. ఇక్కడ విద్యను అభ్యసించిన అనేక మంది విద్యార్థిని, విద్యార్థులు గవర్నమెంట్, ప్రైవేట్ ఉద్యోగాల్లో ఉన్నత స్థానాల్లో ఉన్నారన్నారు. అలాగే విద్యతోపాటు ఆటలలో కూడా విద్యార్థులను ప్రోత్సహించాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. తమ సహకారం ఈ కళాశాలకు ఎల్లప్పుడూ ఉంటుందని వారు తెలిపారు. సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా కళాశాల విద్యార్థులచే నిర్వహించబడిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల సీఈఓ ఎబినేజర్ థామస్, బోర్డు మెంబర్ ఇజ్రైయల్, సిఎఫ్ఓ స్వరూపకుమార్, ప్రిన్సిపల్ సునీత వినయ్, సీనియర్ లెక్చరర్ వెంకటరమణారెడ్డి, పెద్ద అంబర్పేట్ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్ రెడ్డి, గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సిహెచ్ భాస్కరాచారి, పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్ , పెద్ద అంబర్పేట్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సిద్ధెంకి కృష్ణారెడ్డి, కాంగ్రెసు పార్టీ హయత్ నగర్ డివిజన్ అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, శ్రీనివాస్ అడ్వకేట్,గజ్జి శ్రీనివాస్ , యూత్ కాంగ్రెస్ నాయకులు పాలడుగు నాగార్జున, పూర్వ విద్యార్థిని, విద్యార్థులు, పలు పార్టీల రాజకీయ నాయకులు, యాజమాన్యం, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ప్రసాద్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం కి అనూహ్య స్పందన

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

ప్రసాద్స్ ఫౌండేషన్ ,ఆధ్వర్యంలో మియాపూర్ డివిజన్ పరిధిలోని లక్ష్మి నగర్ కాలని లో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరం లో పాల్గొన్న లక్ష్మి నగర్ కాలని వాసులకు, ఆరోగ్య పరీక్షలు చేయించుకున్న 374 మంది ప్రజలకు వివిధ రకాల ఆరోగ్య పరీక్షలు నిర్వహించి వారికి డాక్టర్లు సూచనలు చేసారు. ఈ వైద్య శిబిరాని నిర్వహించుటకు సహకరించిన మోహన్ ముదిరాజ్ కి, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు మా వెన్నంటె ఉండి నడిపించిన శేరిలింగంపల్లి ఏం.ఎల్.ఏ అరెకపూడి గాంధి కి , సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వ సత్యనారాయణ, మియాపూర్ కార్పొరేటర్ శ్రీకాంత్ , రఘునాథ్ రెడ్డి , గంగాధర్ రావు , బాలు నాయుడు కి,శ్రీమతి మేక సరిత , ఏ.యెన్.దుర్గా రావు , వీరేందర్ గౌడ్ , తిరుపతి కి, ఖాజా, ఉత్తమ్ , ఆకుల లక్ష్మణ్, కిరణ్ యాదవ్ కి, శ్రీమతి రోజ, శ్రీ గోపరాజు శ్రీనివాస్ , శ్రీమతి బొబ్బా నవతా రెడ్డి, శ్రీమతి విమల ,ఆర్. వెంకటేశ్వర్లు ,మాతో గత నాలుగు సంవత్సరాలుగా కలిసి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్న మెడికవర్ హాస్పి టల్ యాజమాన్యానికి, డాక్టర్స్ కి, వైద్య సిబ్బందికి, వారి ఉద్యోగులకు, గత 20 సంవత్సరాలుగా మా వెన్నంటే ఉండి నడిపిస్తున్న మన మియాపూర్ డి ఎస్ ఆర్ కె టీమ్ సభ్యులకు, భాషా, రవి ,రాంబాబు ,పరమేష్ ,సుబ్బారావు ,ఎస్.శ్రీనివాస్ , రాజేంద్ర ప్రసాద్ , నాయుడు , చలపతి రావు ,ఆలపాటి శివాజి , వి.లక్ష్మణరావు ,ఎస్.ఎస్.ఆర్.సి, మూర్తి , వెంకట్ రావు , కర్రా మూర్తి , దోనేపూడి శ్రీధర్ , కృష్ణ కిషోర్, సి. శ్రీనివాసులు ,నరసింహా రావు ,కామేశ్వర రావు ,చక్రపాణి , సుదీ.ర్ ,పోపూరి మధు , మేడికొండ సురేష్ ,కర్రి నాని ,భార్గవ్ ,శ్రీ రామ్ ,హనుమంతు , అశోక్ , రాజేష్ ,ముఖ్యంగా లక్ష్మి నగర్ కాలని ముఖ్యులు శ్రీధర్ , రామి రెడ్డి , మహిపాల్ , రాజు , నరేందర్ , వీరభద్ర రావు , ప్రవీణ్ , నరేశ్ అలాగే మా తో పాటు ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించుటకు అను నిత్యం ఎంతో కష్టపడిన ప్రసాద్స్ ఫౌండేషన్ సభ్యులు మా సోదర సమానులు అయిన వినోద్ చౌదరి, రాకేష్ చౌదరి, రావిళ్ళ శ్రీను చౌదరి, శ్రీకాంత్, పెదబాబు, ఎస్. ప్రసాద్, కిలారి ప్రసాద్, సంతోష్, నరేష్ (నాని) తులసి, రాజేష్, శ్రీ మధు సూదన్ రెడ్డి, కమలాకర్ రెడ్డి, పవన్ రెడ్డి, రాజేష్ చౌదరి, రాము, లక్ష్మణ్, జేశ్వంత్, బాలు, చిన్న, మోహన్ రావు, శ్రీకాంత్, రవి మన ప్రసాద్స్ ఫౌండేషన్ తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు. మీ సహకారానికి ధన్యవాదాలు. అలాగే బిగ్ టీవీ యాజమాన్యం కి, బాణం టీవీ యాజమాన్యం కి అలాగే చేతన ఫౌండేషన్ చైర్మన్ వెనిగళ్ళ రవి కుమార్ , చేతన ఫౌండేషన్ సభ్యులు అందరికి , లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ మంజీర సభ్యులు అందరికి మా ప్రత్యేక కృతజ్ఞతలు. సేవే లక్ష్యం-సేవే ముఖ్యం గా మరిన్ని సేవా కార్యక్రమాలు చేపట్టడానికి మీ అందరి సహకారం అందించాలని డి ఎస్ ఆర్ కె ప్రసాద్స్ ఫౌండేషన్ చైర్మన్ డి ఎస్ ఆర్ కె ప్రసాద్, చేతన ఫౌండేషన్ సభ్యులు లీలా ప్రసాద్ డైరెక్టర్ ప్రసాద్స్ ఫౌండేషన్, చేతన ఫౌండేషన్ సభ్యులు ఈ సందర్భంగా కోరారు.



# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మార్మోగిన మహాత్మా నగర్

## శీ విద్యారణ్య భారతి స్వామి కరకమలములతో ఘనంగా యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక..
## ప్రతిష్ట మహొత్సవానికి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు...
## కిక్కిరిసిన దేవాలయం...

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహొత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహొత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని , గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, హొమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్రహ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖరధ్వజ , మహాకుంభాభిషేక మహొత్సవ కార్యక్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచనము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశ మునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాసములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహనములు, జయాది హొమము, బలి ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభాభిషేకం, అలంకరణ, హారతి, మంత్రపుష్పమలను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్టాపన మహొత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగ ణంకి టకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీస్సులు అందించారు. ప్రతిష్టాపన మహొత్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజమాన్యం మూడు రోజులుగా దేవాలయంలో అన్న ప్రసాద వితరణ చేశారు.



# యువత డ్రగ్స్ బారిన పడకుండా క్రీడలను అలవాటుగా మార్చుకోవాలి- మధు యాష్కి గౌడ్

## క్రీడా పాలసీతో క్రీడాకారులను ప్రభుత్వం ప్రోత్సహిస్తుంది
## నాగోల్ లో జీఎస్ కే స్పోర్ట్స్ ఎరినాను ప్రారంభించిన మధుయాష్కి గౌడ్

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):**

నాగోల్ లోని సంస్కృతి వరల్డ్ స్కూల్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన జీఎస్ కే స్పోర్ట్స్ ఎరినాను టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ ఎంపీ మధుయాష్కి గౌడ్ ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. టీపీసీసీ ప్రధాన కార్యదర్శి ఉప్పల శ్రీనివాస్ గుప్తా, కొత్తపేట కార్పొరేటర్ పవన్ కుమార్ గార్లతో కలిసి పలు క్రీడలను ఆడారు. ఈ సందర్భంగా మధు యాష్కి మాట్లాడుతూ.. విద్యార్థులను చిన్నప్పటినుంచే క్రీడలు వైపు మళ్ళించాలని పేర్కొన్నారు. యువత డ్రగ్స్ బారిన పడుతున్న నేటి కాలంలో వారు క్రీడలను అలవర్చుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం కూడా క్రీడలకు ప్రాముఖ్యత ఇస్తుందని స్పోర్ట్స్ పాలసీని రూపొందించి క్రీడాకారులను ప్రోత్సహిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు బొగ్గారపు శరత్, స్పోర్ట్స్ ఏరీనా నిర్వాహకులు గిరిధర్ , కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.





# 2BHKలబ్ధిదారుల హెచ్చరిక

## డిమాండ్లు నెరవేర్చకపోతే భారీ ధర్న

**మల్కాజిగిరి, నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రవ్యాప్త డబుల్ బెడ్రూమ్ కాలనీల్లో ప్రాథమిక సౌకర్యాల కొరతపై నిరసనలు తీవ్రమవుతున్నాయి. తెలంగాణ డబుల్ బెడ్రూమ్ జేఏసీ ఆధ్వర్యంలో మంగళవారం డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్లో నిర్వహించిన సమావేశంలో వందలాది మంది లబ్ధిదారులు పాల్గొని ప్రభుత్వంపై మండిపడ్డారు.అహ్మద్గూడ, చర్లపల్లి, నిజాంపేట్, బాచుపల్లి, మురహరిపల్లి, కోర్రెముల సహా పలు కాలనీల నుంచి హాజరైన లబ్ధిదారులు పెచ్చుల వేయడం, సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్ విధానం రద్దు, ఉచిత మంచినీరు, గృహజ్యోతి పథకం అమలు, లిఫ్ట్ నిర్వహణ, జనరేటర్లు, పాఠశాల-దవాఖానాలు, స్ట్రీట్ లైట్లు, బోర్ల మరమ్మత్తు, అధికారుల బెదిరింపుల నివారణ తదితర 11 డిమాండ్లను లేవనెత్తారు.ఈ డిమాండ్లు తక్షణం నెరవేర్చకపోతే రాష్ట్రవ్యాప్తంగా భారీ ధర్నా-నిరసనలు చేపడతామని జేఏసీ నేతలు హెచ్చరించారు.సమావేశంలో సందీప్, కుమ్మరి రాజు, గడ్డం వినోద్, జంగిలి శివకుమార్, ఎలిమెల ప్రశాంత్, మురారి, కుమార్, నర్సింగ్, పెంటన్న, శేఖర్, జైపాల్, దుర్గాప్రసాద్, చారి, పాషా తదితరులు పాల్గొన్నారు.



# నేడు పెద్ద అంబర్ పేట్ నూతన ఎక్సైజ్ స్టేషన్ ప్రారంభోత్సవం

**హయత్ నగర్ నీలగిరి వార్త (నవంబర్ 23):**

నేడు సోమవారం ఉదయం 10:00"గ లకు హయత్ నగర్- కుంట్లూరు రోడ్డులో నూతనంగా నిర్మించిన పెద్ద అంబర్ పేట్ నూతన ఎక్సైజ్ స్టేషన్ ను రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభిస్తారని హయత్ నగర్ ఎక్సైజ్ సిఐ ధనవంత్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు.

# అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి లోని గాయత్రి మెడోస్ లో శంకర్ స్వామి వారు ఏర్పాటు చేసినటువంటి అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మహా పడి పూజ కార్యక్రమంలో పాల్గొనటం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్ మరియు నాయకులు, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.



# బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిర కార్యక్రమం

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధి శ్రీనివాస్ నగర్ ఫేస్-3 లో విశ్వ హిందూ పరిషత్ బజరంగ్ దళ్ వారి ఆధ్వర్యంలో హుతాత్మ దివాస్ సందర్భంగా రక్తదాన శిబిర కార్యక్రమం లో పాల్గొని రక్తదానం లో పాల్గొన్న వారికి బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి.సర్టిఫికేట్స్ అందజేశారు.ఈ కార్యక్రమం లో కాలనీ అధ్యక్షులు రవీందర్,సురేష్,శ్రవణ్ బోస్,మహేష్,చంటి, సతీష్ చక్రవర్తి,జగదీశ్,పాపయ్య దొర,హర్ష తదితరులు పాల్గొన్నారు.



# ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం దుండిగల్ మున్సిపాలిటీ పరిధి బహదూర్పల్లి డబుల్ బెడ్రూం సముదాయంలో ఏబి హాస్పిటల్ మరియు నిత్య సాయి చారిటబుల్ వారి సౌజన్యంతో ఏర్పాటు చేసుకున్న ఫ్రీ మెడికల్ క్యాంపు కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలని ప్రతిఒక్కరు సేవలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు . ఈ కార్యక్రమంలో తాజా మాజీ వైస్ చైర్మన్ పద్మా రావు, తాజా మాజీ కౌన్సిలర్ నర్సింగం భరత్ కుమార్, సీనియర్ నాయకులు సగ్గిడి శ్రీనివాస్ రావు, మునిసిపల్ బీఆర్ఎస్ యూత్ ప్రెసిడెంట్ మైసిగారి శ్రీకాంత్, దుండిగల్ మునిసిపల్ వైస్ ప్రెసిడెంట్ శివ యాదవ్, నాయకులు వెంకటేష్ గౌడ్, రాజేష్, మరియు డాక్టర్ రఘు, హేమా రెడ్డి, ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.




# బీఎస్పీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త**

బహుజన సమాజ్ పార్టీ శేరిలింగంపల్లి నియోజకవర్గం ఇంచార్జీ గా శంకరోల్ల సురేష్ ముదిరాజ్ నియామకం అయ్యారు. రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు దొడ్డి. శ్రీనివాస్ , జిల్లా ఇంచార్జీ.రవికుమార్ ముదిరాజ్ లు నియమించారు. ఈ సందర్భంగా సురేష్ ముదిరాజ్ మాట్లాడుతు తనపై నమ్మకం ఉంచి నాకు ఈ బాధ్యత అప్పజెప్పినదుకు మాజి ముఖ్యమంత్రి, జాతీయ అధ్యక్షురాలు మాయావతి, రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాహీం శేఖర్, రంగారెడ్డి జిల్లా ఇంచార్జీ బి. రవికుమార్ ముదిరాజ్, శేరిలింగంపల్లి అధ్యక్షుడు నాగరాజు లకు కృతజ్ఞతలు తెలిపాడు. తన పై నమ్మకం ఉంచి ఈ పదవి ఇచ్చినందుకు: అందరి సలహాలు, సూచలు తీసుకుని పార్టీని బలోపేతంచేస్తానాని, వారి నమ్మకాన్ని నిలబెడతానన్నారు. ఈకార్యక్రమలో చందానగర్ డివిజన్ అధ్యక్షులు కే. శేఖర్, హాఫీజ్ పేట్ అధ్యక్షురాలు వై లక్ష్మీ, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మాధవ్, చిన్న, శ్రీనివాస్, మాలకొండయ్యా, రాణి, సుశీల, చంద్రయ్య,, నరెందర్ రెడ్డి, కే.రమాదేవి, నరసమ్మ, నాణేశ్వరరావు, అన్నపూర్ణ, విజయలక్ష్మి, బి. లక్ష్మణ్, పి.నాగమణి,.లీల, రమా, రామమ్మ, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధిలోని పలు వివాహాది శుభాకార్యాలకు మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు..అనంతరం కూన శ్రీశైలం గౌడ్ శ్రీ చిత్తరమ్మ గుడి దర్శనం అనంతరం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు స్వీకరించారు..ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.



# సుచిత్ర ఎక్స్ రోడ్స్ ఫ్లైఓవర్ పనులు వెంటనే పూర్తి చేయాలి

## స్థానికుల డిమాండ్ మధ్య తక్షణ చర్యలు ప్రారంభం






**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని సుచిత్ర ఎక్స్ రోడ్స్ వద్ద మెట్రో సాధన సమితి ఆధ్వర్యంలో సుచిత్ర మేడ్చల్ వరకు శాంక్షన్ అయి నిర్మాణంలో ఉన్న ఫ్లైఓవర్ పనులు నిరవధికంగా నిలిచిపోవడంతో స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేయగా, పనులు వెంటనే పునఃప్రారంభించాలని డిమాండ్ చేస్తూ నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్నాను. ఈ సందర్భంగా బీజేపీ మల్కాజ్గిరి పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్ తో టెలికాన్ఫరెన్స్ ద్వారా మాట్లాడగా, ఎం.పి వెంటనే కేంద్ర రహదారులశాఖ మంత్రి నితిన్ గడ్కరీతో మాట్లాడి, ఫ్లైఓవర్ పనుల ఆలస్యంతో స్థానిక ప్రజలు ప్రతిరోజూ జాతీయ రహదారిపై ఎదుర్కొంటున్న ట్రాఫిక్ సమస్యలు, ప్రమాదాలు మరియు ఇబ్బందులను వివరించారు.తదుపరి, నితిన్ గడ్కరీ గారు మరియు ఈటల రాజేందర్ గారు కలిసి ఎన్హెచ్ హైవే అధికారులు మరియు కాంట్రాక్టర్తో మాట్లాడి, సుచిత్ర మేడ్చల్ హైవే రోడ్ మరియు ఫ్లైఓవర్ పనులను తక్షణమే వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఎం.పి తెలియజేశారు.ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కట్టుబడి, ప్రతి అభివృద్ధి పనిని వేగంగా పూర్తిచేయించేందుకు కృషి చేస్తామని మెట్రో సాధన సమితి సభ్యులకు ఇచ్చిన బీజేపీ మేడ్చల్ అర్బన్ జిల్లా కార్యదర్శి చెరుకుపల్లి భరత్ సింహ రెడ్డి హామీ ఇచ్చారు.

# ప్రజావసరాలకు, యువత అభివృద్ధికి వేదికలుగా కమ్యూనిటీ హాల్ లు ఉపయోగపడాలి





## బిఆర్ఎస్ ఎల్పీ విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ ) కుత్బుల్లాపూర్:**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 125 - గాజుల రామారం డివిజన్ ఎన్టీఆర్ నగర్ బి లో మాజీ మున్సిపల్ చైర్మన్ కెఎం.పాండు జ్ఞాపకార్థం వారి తనయుడు, బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కెపి. వివేకానంద్ తన సొంత ఖర్చులతో నిర్మింప చేసిన యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ హాల్ ను ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు ముఖ్య అతిథిగా హాజరై ఎమ్మెల్యే గారితో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని ప్రతి కాలనీ, బస్తీల అభివృద్ధే లక్ష్యంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి పరుస్తున్నామని, ప్రజా శ్రేయస్సు, సంక్షేమానికి వేదికగా కమ్యూనిటీ హాల్ నిలవాలన్నారు. గత పన్నెండేళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులు వెచ్చించి ప్రతి బస్తీలో కమ్యూనిటీ హాల్ లో నిర్మించామని, రానున్న రోజుల్లో అన్ని బస్తీలో కమ్యూనిటీ హాల్స్ నిర్మించి అభివృద్ధి పరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, డివిజన్ అధ్యక్షులు విజయ్ రాంరెడ్డి, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, సీనియర్ నాయకులు కస్తూరి బాల్ రాజ్, అడ్వకేట్ కమలాకర్, తెలంగాణ సాయి, ఇమ్రాన్ బేగ్, సుంకరి చందు, రాములు గౌడ్, బోయిని మహేష్, ప్రసాద్, శ్రవణ్, శివ నాయక్, యువ చైతన్య వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు శెట్టి శివ కుమార్, ఉపాధ్యక్షులు రుద్ర దూలప్ప, సభ్యులు తిరుపతి రెడ్డి, అశోక్, నరసింహ, రమేష్ రఘుపతి రాములు, నర్సింగ్ యాదవ్, చారి, వెంకటేష్, శివకుమార్, శివారెడ్డి, సోమయ్య, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# పై డిమాండ్లను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించకపోతే భారీ ధర్నా నిర్వహిస్తాము

## తెలంగాణ డబుల్ బెడ్ రూమ్ జేఏసీ

**మల్కాజ్గిరి నీలగిరి వార్త ప్రతినిధి**

రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల డిగ్నిటీ హౌసింగ్ కాలనీ 2బిహెచ్ కే లబ్ధిదారుల ఉమ్మడి కార్యాచరణ సమితి (జేఏసీ) ఆధ్వర్యంలో ఈ రోజు డా. బి.ఆర్. అంబేద్కర్ భవన్లో భారీ సమావేశం నిర్వహించ బడింది. అహ్మద్గూడ, చర్లపల్లి, నిజాంపేట్, బాచుపల్లి, మురహరిపల్లి, కోర్రెముల తదితర ప్రాంతాల నుండి వందలాది మంది లబ్ధిదారులు ఈ సమావేశంలో పాల్గొని, తమ కాలనీల్లో ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకొచ్చారు. సమావేశంలో లబ్ధిదారులు ప్రధానంగా కింది డిమాండ్లను లేవనెత్తారు:9వ అంత స్తులో పెచ్చులు వేయడం పూర్తిగా ప్రభుత్వ బాధ్యత.కాలనీల్లో ఎస్ పి టి (సీవేజ్ ట్రీట్మెంట్ ప్లాంట్) విధానం రద్దు చేయాలి.ఉచిత మంచినీటిని లబ్ధిదారులకు అందించాలి.గృహజ్యోతి పథకాన్ని 2 బిహెచ్ కె కాలనీలకు కూడా వర్తింప జేయాలి.లిఫ్ట్ల టిఎంసి (వార్షిక నిర్వహణ ఒప్పందం) బాధ్యతను మరో రెండు సంవత్సరాలు ప్రభుత్వమే చూడాలి.అన్ని కాలనీల్లో జనరే టర్లను తక్షణమే అందజేయాలి.కాలనీల్లో ప్రభుత్వ పాఠశాలలు నిర్మించాలి.ప్రభుత్వ దవాఖానాలు ఏర్పాటు చేయాలి. పనిచే యని బోర్లను తక్షణం మరమ్మత్తు చేయిం చాలి.ఇన్స్పెక్షన్ అంటు భయభ్రాంతులకు గురించేస్తున్న అధికారులు వల్ల పనులు వాయిదులకు ఒటున్న ప్రజలు అలాటి బెదిరి ంపులు తక్షణమే ఆపాలి.చాలా కాలనీల్లో స్ట్రీట్ లైట్లు లేని పరిస్థితి ఉంది వెంటనే ఏర్పాటు చేయాలి.పై డిమాండ్లను ప్రభు త్వం తక్షణమే పరిష్కరించకపోతే, అన్ని ప్రాంతాల 2 బిహెచ్ కే లబ్ధిదారులతో కలిసి రాష్ట్రవ్యాప్తంగా భారీ ధర్నానిరసన కార్యక్రమాలు చేపడతామని జేఏసీ నేతలు హెచ్చరించారు.ఈ యొక్క కార్యక్రమంలో పాల్గొన్న హైమద్ కూడా లబ్ధిదారులు సందీప్, కుమ్మరి రాజు, గడ్డం వినోద్, జంగిలి శివకుమార్, ఎలిమెల ప్రశాంత్, మురారి, కుమార్, నర్సింగ్, పెంటన్న, శేఖర్, నిజాంపేట్ నుంచి జైపాల్, బాచుపల్లి నుంచి దుర్గాప్రసాద్ ,చారి, చర్లపల్లి నుంచి పాషా లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.




# తెలంగాణ రాజ్యాధికార పార్టీ, రంగారెడ్డి జిల్లా కమిటీ నియామకం

## కొత్త నియామక పత్రాలు అందించిన ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్..

**శేరిలింగంపల్లి నీలగిరి వార్త:**

రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా కమిటీ రంగారెడ్డి జిల్లా కొత్త నియామకాలలో ఎంపికైన నాయకులు ఆదివారం ఉప్పల్ లో టిఆర్ పి కార్యలయంలో రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, ఉమ్మడి రంగారెడ్డి జిల్లా ఇంచార్జి సుధగాని హరిశంకర్ గౌడ్ ని మర్యాద పూర్వకంగా కలిసి తమ నియా మక పత్రాలను అందజేశారు. ఈ సంద ర్భంగా జరిగిన సమావేశంలో జిల్లా అధ్య క్షుడు అడ్వకేట్ బండారి రమేష్ యాదవ్, ప్రధాన కార్యదర్శి కోట్ల వాసుదేవ్, అలాగే ఇతర జిల్లా స్థాయి నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న, వర్కింగ్ ప్రెసిడెంట్ సుధాగాని హరిశంకర్ గౌడ్ మాట్లాడుతూ..పార్టీ బలోపేతం, డిజిటల్ విస్తరణ, సోషల్ మీడియా శక్తివంతం, గ్రామ స్థాయి కార్యకలాపాల వేగ వంతం వంటి కీలక అంశాలు మాట్లాడి టిఆర్ పి జిల్లాలో బలోపేతం చేయాలని అన్నారు. కొత్తగా పార్టీ పదవిలో నియమితులైన నాయకులకు పార్టీ భవిష్యత్ కార్యాచరణ, ప్రజలతో అనుసంధానం, బాధ్యతలపై తీన్మార్ మల్లన్న స్పష్టమైన మార్గదర్శకాలను అందించారు. నియామక పత్రాలు పొందిన నాయకుల హోదాలు, నాయకులు వర్కింగ్ ప్రెసిడెంట్లుగా బీమాగొని మహేష్ గౌడ్, మింగని నర్సింగ్ ముదిరాజ్, ఉపాధ్యక్షుడుగా పొనుగోటి సందీప్, ఉపాధ్యక్షుడిగామద్దగుడెం జనార్దన్ ముదిరాజ్, అధికార ప్రతినిధిలుగా బొంగు వెంకటేష్ గౌడ్, సబ్బరి గారి రాజు, సహాయక కార్యదర్శు లుగా శాగంటి శ్రీనివాస్, నారబత్తుల లింగాచారి, అలే వీరభద్రయ్య, మీడియా ఇన్చార్జిగా తేళ్ల ప్రశాంత్, మహిళా నాయకురాలులు రంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలుగా బండారు విజయలక్ష్మి, రంగారెడ్డి జిల్లా మహిళా వర్కింగ్ ప్రెసిడెంట్ గుల్ల వాసుకి, కార్యదర్శిగా దాస్యం మౌనిక, రంగారెడ్డి జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యురాలు వనుము పద్మ, నియామక పత్రాలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో పొనుగోటి ప్రశాంత్, వినయ, కొమురయ్య, డానీ, టిఆర్ పి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# దేవరకొండ ఎల్ఐసి కుటుంబ సభ్యులకు ఈ అవార్డు అంకితం

ఎల్ఐసి జోనల్ వ్యాపార పోటీలో విజయం సాధించిన రాము చౌహాన్ మనాలిలో రాము చౌహాన్ ను సత్కరించిన జోనల్ మేనేజర్ వ్యాపార పోటీలలో దేవరకొండ బ్రాంచ్ ముందంజ దేవరకొండ బ్రాంచ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ చరిత్రలో సువర్ణ అక్షరాలు దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్

**దేవరకొండ నీలగిరి వార్త**






లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎల్ఐసి) లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పరచుకుంటూ దినదినాభి వృద్ధిగా అంచలంచలుగా ఎదుగుతూ భారత దేశంలో ఉన్న ఎల్ఐసి బ్రాంచ్ లకు దీటుగా వ్యాపారంలోనూ విధినిర్వహణ లోనూ తను అనుకున్నదే పరిపాటిగా చేసే పని దైవంగా భావించడంతో ఏ పని చేసిన విజయమే తప్ప, పనిచేసే బ్రాంచీని పదిల పరుస్తూ సహ ఉద్యోగులే కుటుంబ సభ్యులుగా వారితో కలిసి మెలిసి ఎల్ఐసి వ్యాపార రంగంలో ఒక దిగ్గజ వ్యాపార వేత్తగా ఎంతో మందికి ఆదర్శంగా నిదర్శనంగా అందరి మన్ననలు చూరగొంటున్న మన గిరిజన ప్రాంత ముద్దుబిడ్డ దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్.

**ఎల్ఐసి లోకి రాము చౌహాన్ ప్రస్థానం**

నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లోని మారుమూల ప్రాంతమైన చందంపేట మండలం లో తెల్దేవరపల్లి గ్రామానికి చెందిన సపావాట్ రాము చౌహాన్ విద్యాభ్యాసం అంత తన గ్రామంలో ప్రాథమిక ఈవిద్యను అభ్యసించి పట్టణమైన దేవరకొండలో జూనియర్ కళాశాలలో విద్యాభ్యాసం పూర్తి చేసుకున్న ఆయన 1989 సంవత్సరంలో స్టెనోగ్రాఫర్ గా మచిలీపట్నంలో ఉద్యోగం సాధించారు. ఆ తర్వాత హైదరాబాదులో జోనల్ ఆఫీసర్ గా 25 సంవత్సరాల పాటు తన సేవలను అందించారు. 2012వ సంవత్సరం అక్టోబర్ నెలలో ఒంగోలు జిల్లాలోని అద్దంకి పట్టణానికి కి ప్రమోషన్ మీద బ్రాంచ్ మేనేజర్ గా బాధ్యతలు చేపట్టారు. 2013-14వ సంవత్సరంలో నెల్లూరు జిల్లా గూడూరు పట్టణంలోని ఎస్. కే .రాయ్ చైర్మన్ తో ఎస్. రాము చౌహాన్ ను ఘనంగా సన్మానించారు. అక్కడినుండి బదిలీపై హైదరాబాదులోని చైతన్యపురి ముషీరాబాద్ హిమాయత్ నగర్ బ్రాంచ్ లలో ఆయన సేవలను అందించారు. అంతేకాకుండా వారి సేవలను గుర్తించి ఆన్ ట్రాన్స్ఫర్ మీద ఆంధ్రప్రదేశ్ లోని పిఠాపురం బ్రాంచ్ కి బదిలీపై వెళ్లారు. ఆ బ్రాంచ్ ను వ్యాపార పరంగా ఎంతో ఉన్నతమైన స్థాయిలో ఉంచడంతోపాటు ఆల్ ఇండియా లెవెల్లో ఆ బ్రాంచ్ కి 9వ ర్యాంకు సాధించడంలో రాము చౌహాన్ పాత్ర చాలా ముఖ్యమైనది. అదే క్రమంలో సికింద్రాబాద్ డివిజన్ అయిన గిరిజన ప్రాంతమైన దేవరకొండ కు గిరిజన ముద్దుబిడ్డ తన స్వగ్రామంలో సేవలందించేందుకుగాను ప్రమోషన్ పై దేవరకొండ బ్రాంచ్ కి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ గా ఎస్.రాము చౌహాన్ బాధ్యతలు స్వీకరించారు.

**3 14 బ్రాంచీలలో ఒకటిగా నిలిచిన దేవరకొండ బ్రాంచ్**

ఇదే క్రమంలో ఎల్ఐసి లో గత కొద్ది నెలల క్రితం ఎల్ఐసి జోనల్ కార్యాలయం వారు నిర్వహించిన వ్యాపార పోటీలలో పాల్గొని విజయం సాధించిన బ్రాంచీలకు హిమాచల్ ప్రదేశ్ రాష్ట్రం మనాలిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జోనల్ మేనేజర్ ఆ బ్రాంచ్ మేనేజర్లను ఘనంగా సన్మానించారు. అంతేకాకుండా ఆంధ్రప్రదేశ్ తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో ఉన్న ఎల్ఐసి కార్యాలయాలకు ఈ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలలో దాదాపుగా 314 బ్రాంచీలకు గాను కేవలం 46 బ్రాంచీలు మాత్రమే ఈ వ్యాపార పోటీల్లో అర్హత సాధించడం జరిగింది. అర్హత సాధించిన బ్రాంచీలలో కేవలం 23 బ్రాంచీలకు మాత్రమే భార్యాభర్తలకు సన్మానానికి అర్హత సాధించడం జరిగింది. అర్హత సాధించిన వారిలో దేవరకొండ బ్రాంచ్ ఒకటిగా నిలిచి నిలవడం లో కీలక పాత్ర పోషించిన దేవరకొండ సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్ . రాము చౌహాన్ కు జోనల్ మేనేజర్లచే సన్మానం సత్కారం చేయడం జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ బ్రాంచ్ మేనేజర్ రాము చౌహాన్ మాట్లాడుతూ 314 బ్రాంచీలలో దేవరకొండ బ్రాంచ్ ఒకటిగా నిలవడం చాలా ఆనందంగా ఉందని ఈ సన్మానం ఈ అవార్డు దేవరకొండ ఎల్ఐసి కుటుంబ సభ్యులకు అంకితం చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. దేవరకొండ బ్రాంచ్ లో పనిచేస్తున్న ప్రతి ఒక్కరికి జరిగిన సన్మానంగా భావిస్తున్నానని ఈ పోటీలలో దేవరకొండ బ్రాంచ్ ఒకటిగా నిలవడం ఈ పోటీలలో విజయం సాధించడానికి సహకరించిన ఏజెంట్ మిత్రులు తమ ఉనికిని చాటుకున్నారని ఆయన గుర్తు చేశారు. రానున్న రోజుల్లో ఇదే చైతన్యంతో దేవరకొండ బ్రాంచ్ ను మరింత ముందుకు తీసుకెళ్తామని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు. అదేవిధంగా దేవరకొండ ఎల్ఐసి ఏజెంట్ మిత్రులందరూ సమైక్యంగా పని చేసే తమ వ్యాపారాన్ని పెంపొందించుకోవ దంతోపాటు దేవరకొండ ఎల్ఐసి బ్రాంచ్ ను ఉన్నత శిఖరాలకు చేరేందుకు కృషి చేయాలని ఆ ఆత్మవిశ్వాసాన్ని మన స్ఫూర్తిగా స్వీకరించాలని ఆయన తెలిపారు. ఈ పోటీలకు సహకరించిన డెవలప్మెంట్ ఆఫీసర్లకు సి ఎల్ ఐ ఏ మిత్రులకు డైరెక్ట్ ఏజెంట్ మిత్రులకు ఏజెంట్ మిత్రులకు కార్యాలయ సిబ్బందికి ఆయన అభినందనలు కృతజ్ఞతలు తెలియజేశారు.

# మహిళల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

మహిళలందరికీ నాణ్యమైన చీరల పంపిణీ - మహిళలను కోటేశ్వరులను చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త

**నీలగిరి వార్త, సూర్యాపేట:**



మహిళల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేస్తుందని సూర్యాపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ గట్టు శ్రీనివాస్ గుప్త అన్నారు. ఆదివారం సూర్యాపేట మండల పరిధిలోని టేకుమట్ల గ్రామంలో ఇందిర మహిళా శక్తి చీరల పంపిణీలో భాగంగా రెండు సంఘ బంధాలకు సంబంధించి 88 స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులకు 880 చీరలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గట్టు శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీ మేరకు మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం జరిగిందని, అదే విధంగా వడ్డీ లేని రుణాలను మహిళలకు అందజేయడం జరుగుతుందని తెలిపారు. బడుగు బలహీన వర్గాలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరికి సన్నబియ్యం అందించడం జరుగుతుందన్నారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేయడంతో పాటు 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్ సౌకర్యం అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రతి మహిళను కోటేశ్వర్లను చేయాలనే సంకల్పంతో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంక్షేమానికి నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. త్వరలో జరగబోయే స్థానిక ఎన్నికల్లో మహిళలందరూ కాంగ్రెస్ పార్టీకి మద్దతు తెలిపి తమ సత్తా చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వీబీకేలు డి. హేమలత,ఎన్. సరిత, మహిళ సంఘాల సభ్యులు సూరారపు మంజుల, చెరుమళ్ళ పద్మ, సుంకరి నాగమ్మ, ఆలేటి సునీత, నిర్మల, దాసరి నరసయ్య, కాంపాటి రమేష్, బసవరాజు రాంబాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శతజయంతి వేడుకలు

**నీలగిరి వార్త, సూర్యాపేట:-**

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా వారి శతజయంతి వేడుకలు సూర్యాపేటలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదురుగా గల సత్రం బజార్ ప్రాంతంలోని స్వామి మందిరంలో ఉదయం సుప్రభాతంతో కార్యక్రమాలు ప్రారంభమయ్యాయి. అనంతరం భక్తులు 100 జ్యోతులతో చేసిన మహానగర సంకీర్తన, రుద్రాభిషేకం భక్తి పారవశ్యాన్ని నింపాయి. బాలవికాస్ విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. మధ్యాహ్నం నారాయణ సేవగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. అలాగే వివిధ మాలదారుల స్వాములకు ప్రత్యేక సేవలు నిర్వహించారు. సాయంత్రం 6 గంటలకు భజనలతో కార్యక్రమాలు కొనసాగగా, జులా సేవ అనంతరం మహా హారతితో వేడుకలు ముగించాయి. ఈ కార్యక్రమంలో కన్వీనర్ వెంకటరమణ, రాంబాబు, ఆంజనేయులు, సాయి మనోజ్, సాయి చరణ్, కల్లూరి నాగయ్య, చల్లా సత్యనారాయణ, సోమయ్య, నరసింహారావు, రాజేష్, గుండా యాదగిరి, రవితేజ, మాధవి, గిరిజ,శోభారాణి, భక్తులు పెద్ద ఎత్తున హాజరై స్వామి శతజయంతి వేడుకలను విజయవంతం చేశారు.







# ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే

**మద్దిరాల నీలగిరి వార్త నవంబర్ 24**

సూర్యాపేట జిల్లా తుంగతుర్తి నియోజకవర్గం మద్దిరాల మండలంలో ఇందిరా మహిళా శక్తి చీరలు పంపిణీ చేయడం జరిగినది మండల కేంద్రం మద్దిరాల జిల్లా పరిషత్ హైస్కూల్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీర్చుకున్నా ఇందిరా మహిళా శక్తి చీరల పంపిని ప్రారంభించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక ఎమ్మెల్యే మందుల సామెల్ పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రాష్ట్రంలోని ప్రతి ఒక్క ఆడబిడ్డ సంతోషంగా ఉండాలని ప్రతి ఒక్కరికి చీరలు అందేలా ప్రతి ఒక్క అధికారి కృషి చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీడీవో సత్యనారాయణ రెడ్డి, ఎపిఎం శ్రీనివాస్ సి సి సుధాకర్,మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు పచ్చి పాల వెంకన్న సుమతి, ముక్కాల అవిలమల్లు, వల్లపు రమేష్, నలమాస ఉపేందర్, మరియు మహిళలు తదితరులు పాల్గొన్నారు.



# భవిష్యత్ తరాలకి చత్రపతి శివాజీ కీర్తి ని తెలియజేయాలి

విగ్రహ భూమి పూజ కార్యక్రమం లో శాసనసభ్యులు బిఎల్ఆర్

**నీలగిరి వార్త / మిర్యాలగూడ/ నవంబర్ 23**

మిర్యాలగూడ పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేస్తున్న ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ప్రతిష్ట భూమి పూజ కార్యక్రమంలో మిర్యాలగూడ శాసనసభ్యులు లిబత్తుల లక్ష్మారెడ్డి పాల్గొన్నారు.. ఈ సందర్భంగా శాసనసభ్యులు లక్ష్మారెడ్డి మాట్లాడుతూ మహా వీరుడు ఛత్రపతి శివాజీ మహారాజ్ కీర్తిని భవిషత్తు తరాలకు తెలియజేసేలా వారి విగ్రహాన్ని ప్రతిష్ఠించడం అభినందనీయం అన్నారు.. సనాతన ధర్మం కోసం వారు చేసిన పోరాటం ప్రతిఒక్కరికి స్ఫూర్తి అని అన్నారు.. ఈ కార్యక్రమంలో ప్రముఖ వ్యాపారవేత్త గుడిపాటి నవీన్, మిర్యాలగూడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నకిరేకంటి భాస్కర్ శ్రీ ధర్మశాస్త్ర పీఠం స్వాములు మాధవ రాజు, విజయ్, వెంకటేష్, ఉదయ్ ,సందీప్, నాగేశ్వరరావు, శ్రీను, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు బిఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు

**దేవరకొండ నీలగిరి వార్త**

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, బంజారా ముద్దుబిడ్డ, నిస్వార్థపరుడు, నిత్యం ప్రజల్లో ఉండే ప్రజా సేవకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు,బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఆదివారం దేవరకొండ పట్టణంలోని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు టివిఎన్ రెడ్డి,బిఆర్ఎస్వి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేముల రాజు,బిఆర్ఎస్వి దేవరకొండ నియోజకవర్గ అధ్యక్షులు బొడ్డుపల్లి కృష్ణ,దండేకర్ ప్రసాద్,రమావత్ రమేష్, కేతావత్ శంకర్,జనీ బాబా, పొట్ట మధు,అఫ్రోజ్,జమీర్ బాబా, ముదిగొండ హరిదాస్ ,సుధాకర్,నేనావత్ నాగార్జున్, జంగయ్య,వాడిత్య గణేష్, ప్రశాంత్, విక్కి,పాల్గొన్నారు.



# సంక్షేమ వసతి గృహ విద్యార్థులకు వనభోజన మహెూత్సవ కార్యక్రమం

**దేవరకొండ నీలగిరి వార్త**

ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాల్లో విద్యార్థిని విద్యార్థులకు మానసిక ఒత్తిడిని జయించడం కోసం జిల్లా ఉప సంచాలకులు ఆదేశాల మేరకు దేవరకొండ ప్రభుత్వ కులములు అభివృద్ధి శాఖ బాలికల వసతిగృహం, మరియు బాలుర వసతి గృహము, ఏ వన్, ఏ టు, కొండమల్లేపల్లి, విద్యార్థినీ విద్యార్థులను ఆదివారం దేవరకొండ ఖిల్లా దుర్గం లోని ఖిల్లా పార్కులో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ ఆటలు పాటలు నృత్యాలు సంస్కృతిక కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. విద్యార్థులతో కలిసి వనభోజనాలను చేసినారని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఆనందంతో ఉత్సాహంగా గడిపినట్లు సంక్షేమ అధికారులు తెలిపారు. విద్యార్థుల కోసం ఇలాంటి కార్యక్రమాలను మరిన్ని ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వసతిగృహ సంక్షేమ అధికారులు డి. రుణాదేవి, ఎస్. నాగరాజు, బి. దిలీప్ కుమార్, ఎస్.కె. మహమ్మద్, మరియు నాలుగవ తరగతి సిబ్బంది విద్యార్థినీ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# ఘనంగా స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ డా,,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్,ఐపీఎస్ (వి.ఆర్.ఎస్.) జన్మదిన వేడుకలు

**మునగాల ప్రతినిధి**

**నీలగిరివార్తనవంబర్ 23**



మునగాల:మండలపరిధిలోని కలకోవ గ్రామంలో స్వేరోస్ ఫౌండర్ చైర్మన్ వ్యవస్థాపకులు డా,,ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, గారి జన్మదిన వేడుకలను ఘనంగా స్వేరోస్ ఆధ్వర్యంలో నిర్వహించారు,ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా స్వేరోస్ రాష్ట్ర నాయకులు మాతంగి యేసుబాబు,తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం అధ్యక్షులు కామ్రేడ్ బుర్రి శ్రీరాములు, ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు మాదిగ, స్వారోస్ కోదాడ నియోజకవర్గ కార్యదర్శి గద్దల మోహన్ కుమార్,కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖఅధ్యక్షులు పనస శంకర్,లు ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిని చేశారు,వారు మాట్లాడుతూ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ సార్, వెద్యుకేషన్ సెక్రెటరీగా ఉన్నప్పుడు హాస్టల్, గురుకులాలు, మెరుగైన సౌకర్యాలను విద్యార్థులకు అందించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు,వారిని ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని వారి సేవలను కొనియాడారు,ఈకార్యక్రమంలో కొంపెల్లి లింగయ్య,చెవుల వెంకన్న,చిర్రా శ్రావణ్,పాతకోట్ల విక్రమ్,వంశి, పాతకోట్ల గోవర్ధన్,గద్దల గిరి,తదితరులు పాల్గొన్నారు.

# పొలం వద్ద,కుటుంబ కలహాలతో ఘర్షణ, పలువురి పై కేసు నమోదు ఎస్సైబి ప్రవీణ్ కుమార్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: నవంబర్ 23**

మునగాల:మండల పరిధిలోనిబరాఖత్ గూడెం గ్రామానికి చెందిన దొంతిరెడ్డి కళావతి సుధాకర్ రెడ్డి కి ఒక కొడుకు ఉపేందర్ రెడ్డి మరియూ రణబోతు జ్యోతి రాంరెడ్డి ఇద్దరు సంతానం కలరు. గత కొంతకాలంగా తల్లీ, కుమారుడు ఒక వైపు మరియూ కూతురు ఒక వైపు ఉండగా, ఈ ఇరువురి మద్యన కుటుంబ తగాదాలు ఉన్నవి. రణబోతు జ్యోతి కి బరాఖత్ గూడెం గ్రామ పరిధిలో వ్యవసాయ భూమి ఉన్నది. ఇట్టి పొలంను రణబోతు జ్యోతి అదే గ్రామానికి చెందిన వారికి కౌలుకి ఇచ్చినారు. అయితే కుటుంబ తగాదాలు మనస్సులో పెట్టుకుని, ఆదివారం తేదీ: 23.11.2025 ఉదయం 8 గంటలకు రణబోతు జ్యోతి, ఆమె కుమార్తెలు ఇద్దరు, భర్త రాంరెడ్డి, పొలం కౌలుదారులు మరియూ పంట పొలం కోయటానికి హార్వెస్టర్ మిషన్ తో కలసి పొలం వద్దకు వెళ్ళి పంట కోయటానికి ప్రయత్నిస్తుండగా, ఇంతలో అక్కడకు ఆమె తల్లి, తమ్ముడు అయిన దొంతిరెడ్డి కళావతి %ఔ/శీ% సుధాకర్ రెడ్డి, ఉపేందర్ రెడ్డి లు వేరే మరొక ట్రాక్టర్ తో అక్రమంగా జ్యోతి భూమి లోకి ప్రవేశించి, అక్కడ ట్రాక్టర్ తో హార్వెస్టర్ మిషన్ ను గుద్ది మిషన్ రేడియేటర్ డ్యామేజీ చేసినారు, అడ్డు వెళ్ళిన రణబోతు జ్యోతి, ఆమె ఇద్దరు కుమార్తెలు, జ్యోతి భర్త రాంరెడ్డి లపై దాడి చేసి కొట్టి భయభ్రాంతులకు గురి చేసినారు. అంతేకాక జ్యోతి ఇద్దరు కుమార్తెల పట్ల ఉపేందర్ రెడ్డి అసబ్యంగా ప్రవర్తించ్చినాడు.వీరంతా గాయపడి చికిత్స కోసం గవర్నమెంట్ హాస్పిటల్ కోదాడ కి వెళ్ళి చికిత్స పొంది వచ్చి రణబోతు జ్యోతి ఫిర్యాదు చేయగా దొంతిరెడ్డి కళావతి, ఆమె కొడుకు ఉపేందర్ రెడ్డి లపై మునగాల ఎస్సై బి. ప్రవీణ్ కుమార్ కేసు నమోదు చేసి పరిశోధన ప్రారంభిచటం జరిగినది." అని పత్రికా ప్రకటనలో తెలిపినారు.

## వరంగల్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా

### సాయిబాబా జయంతి వేడుకలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

పుట్టపర్తి సాయిబాబా జన్మదిన వేడుకలను వరంగల్ పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిపాలన విభాగం కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో, పుట్టపర్తి సాయిబాబా చిత్రపటానికి అడిషనల్ డీసీపీ శ్రీనివాస్ పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సురేంద్ర, ఆర్. ఐ శ్రీనివాస్, సతీష్, ఆర్. ఎస్. ఐ శ్రవణ్ కుమార్ ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదు

### నగర మేయర్ గుండు సుధారాణి.

### 29 వ డివిజన్ లో శానిటేషన్ తనిఖీలు నిర్వహించిన మేయర్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

చెత్త తొలగింపు పనులలో నిర్లక్ష్యం తగదని నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అన్నారు.ఆదివారం మేయర్ ప్రాతినిధ్యం వహిస్తున్న 29 వ డివిజన్ లోని రాజీవ్ గాంధీ విగ్రహం ప్రాంతం తోపాటు పోతన నగర్ లోని సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను ఆకస్మికం గా తనిఖీ చేసి చెత్త నిర్వహణ తీరును పరిశీలించి సమర్ధవంతం గా చేపట్టుటకు సిబ్బందికి తగు సూచనలు చేశారు.ఈ సందర్భం గా మేయర్ మాట్లాడుతూ పారిశుద్ధ్య సిబ్బంది చెత్త ను ఎప్పటికపుడు తరలించడమే కాకుండా తడి పొడి చెత్త ను వేరు గా అందించేలా ప్రజల్లో అవగాహన కలిగించాలని అన్నారు.అనంతరం బల్దియా పోతన నగర్ లో నిర్వహిస్తున్న సెకండ్ ట్రాన్స్ఫర్ స్టేషన్ ను క్షేత్ర స్థాయి లో సందర్శించి చెత్త నిర్వహణ తీరును పరిశీలించి కంపాక్టర్ ల పని తీరు ను పరిశీలించి మాట్లాడుతూ ఏజెన్సీ వారు కంపాక్టర్ లను సమర్థవంతం గా నిర్వహించాలని కంపాక్టర్ మరమ్మత్తు కు గురైతే చెత్త తరలింపులో జాప్యం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసి అందుబాటులో ఉంచాలని మేయర్ అన్నారు.




## నగరంలో జరిగిన వివాహ మహోత్సవంలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించిన

### గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ నగరంలోని హంటర్ రోడ్డు లో పద్మావతి గార్డెన్స్ లో జరిగిన నారగోని స్వప్న మురళి గౌడ్ కూతురు వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించిన గ్రేటర్ వరంగల్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజనాల శ్రీహరి తోపాటు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ యూనియన్ ఐజేయు వరంగల్ జిల్లా కార్యదర్శి మట్ట దుర్గాప్రసాద్, బిజెపి నాయకులు సిద్ధం నరేష్, పోలెపాక ప్రసాద్ తదితరులు పాల్గొని వధూవరులను ఆశీర్వదించారు.



## నూతన వదూ వరులను ఆశీర్వదించిన

### మోకుదెబ్బ రమేష్ గౌడ్.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ పట్టణ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు నారగోని స్వప్న-మురళి గౌడ్ దంపతుల కూతురు అనిక-అనిల్ గౌడ్ వివాహం హంటర్ రోడ్డు లోని పద్మావతి ఫంక్షన్ హల్ లో ఆదివారం జరిగింది. ఈ వివాహం లో పాల్గొని నూతన వదూవరులను గౌడ జన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ అనంతుల రమేష్ గౌడ్ హాజరై ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలంగాణా గౌడ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు గట్టు నరేష్ గౌడ్,ఓబీసీ జిల్లా నాయకులు బండారి జనార్ధన్ గౌడ్, కొయ్యేడి ప్రవీణ్ గౌడ్, నాగపూరి సంజయ్ గౌడ్, మడ్డి చేరాలు గౌడ్, నాగపూరి క్రాంతి గౌడ్, వరంగల్ డీసీసీ అధ్యక్షులు ఎండి.అయూబ్ పాషా, చిర్ర అశోక్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ భద్రకాళి అమ్మవారిని దర్శించుకున్న





### మంత్రి వాకాటి శ్రీహరి, ఎమ్మెల్యేలు.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధి గాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానాన్ని ఆదివారం ఉదయం తెలంగాణా రాష్ట్ర పశు సంవర్ధక, క్రీడలు యువజన సర్వీసుల శాఖా మంత్రి వాకిటి శ్రీహరి, వరంగల్ పశ్చిమ ఎం.ఎల్.ఏ నాయిని రాజేందర్ రెడ్డి, వర్ధన్నపేట శాసనసభ్యులు కె.ఆర్ నాగరాజు లు సందర్శించారు. ఆలయానికి విచ్చేసిన మంత్రి, ఎం.ఎల్.ఏలకు ఆలయ ధర్మకర్తలు ఓరుగంటి పూర్ణచందర్, భద్రకాళి శేషు అయ్యగారు, వేద పండితులు, వేదవిద్యార్థులు పూర్ణకుంభం, మంగళవాద్యాలతో ఘన స్వాగతం పలికారు. ముందుగా ఆదిశంకరా చార్యులు, వల్లభ గణపతిని దర్శించిన అనంతరం ఆలయంలోకి ప్రవేశించి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. పూజానంతరం ఆలయ మహా మండపంలో అర్చకులు, వేదపండితులు మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శ్రీ దేవరకొండ విజయలక్ష్మి సురేందర్, హనుమకొండ తహశీల్దార్ శ్రీ రవీందర్, మట్వాడ సి.ఐ శ్రీ కరుణాకర్, పర్యవేక్షకులు సిబ్బంది తదితరులున్నారు. పూజానంతరం దేవాలయంలో నిర్వహించుచున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి యాగంలో పాల్గొన్నారు.అనంతరం కుడా చైర్మన్ శ్రీ ఇనుగాల వెంకట్రాం రెడ్డి సతీసమేతంగా విచ్చేసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహింపజేశారు. ఆలయానికి విచ్చేసిన శ్రీ కుడా చైర్మన్ కి ఆలయ అధికారులు ఘనస్వాగతం పలికారు. పూజానంతరం ఆలయ మహామండపంలో శ్రీ భద్రకాళి శేషు ఆధ్వర్యవమున మహదాశీర్వచనం నిర్వహించి అమ్మవారి శేషవస్త్రములు బహూకరించి ప్రసాదములు అందజేశారు.

## మహిళలు అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలువాలన్నదే కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం లక్ష్యం

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

మహిళలల ఆర్థికాభివృద్ధికి, వారి ఉన్నతికి కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది గీసుగోండ మండలంలోని కొనయమాకుల రైతు వేదికలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదివారం గీసుగొండ మండలంలోని కొనయామకుల రైతు వేదికలో మండల పరిధిలోని మహిళలకు జిల్లా కలెక్టర్ సత్య శారద తో కలిసి పరకాల శాసనసభ్యులు శ్రీ రేవూరి ప్రకాశ్ రెడ్డి ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు నాణ్యమైన చీరలు అందిస్తున్నామని,మన ప్రభుత్వంలో పేదల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తున్నా మన్నారు మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందితే కుటుంబాలతో పాటుగా,రాష్ట్రం, దేశం కూడా అభివృద్ధి చెందుతుందని అన్నారు. రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలన్నదే ప్రభుత్వం లక్ష్యమన్నారు. గత ప్రభుత్వం ప్రతి 10 సంవత్సరాలలో చేయలేని పనులు గుర్తుంచుకొని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న పనులు ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలి అన్నారు. చెప్పిన ప్రతి వాగ్దానాన్ని కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అంచెలంచలుగా నెరవేరుస్తుందని బిఆర్ఎస్ గత ప్రతి సంవత్సరాల పాలనలో ధనిక రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా మార్చిందని, అభివృద్ధి ముసుగులో దోచుకున్నారన్నారు.కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం మహిళలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, మొదటగా ఉచిత బస్సు సౌకర్యం ప్రయాణాన్ని కల్పించిందని అన్నారు పరకాల మహిళా డైరీ మహిళల భవిష్యత్ నిర్మాణానికి పునాదిగా నిలవాలి అని, మహిళా శక్తి ఉప్పనల ముందుకు సాగాలని అన్నారు.మహిళలకు సాంఘిక చైతన్యం, పొదుపు అలవాటు చేసి,ఆర్థిక పరిస్థితికి మహిళ సమస్యలు ఉపయోగపడతాయని తెలిపారు. అధికారులు ప్రజా ప్రతినిధులు కలిసి సమన్వయంతో కలిసి పనిచేస్తేనే అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు.



# రైతుల సమస్యలపై రేపు హన్మకొండలో బిజెపి ఆధ్వర్యంలో మహా 'రైతు దీక్ష'

### బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి.

### తెలంగాణ రైతాంగ సమస్యల పై నిమ్మకునీరెత్తిన్నట్టు వ్యవహారిస్తున్న రేవంత్ రెడ్డి సర్కార్.

### బిజెపి కిసాన్ మోర్చ జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త

రాష్ట్ర ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ, ఎన్నికల హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ.. భారతీయ జనతా పార్టీ బిజెపి ఆధ్వర్యంలో రేపు అనగా మంగళవారం ఉదయం 10:00 గంటలకు హన్మకొండలోని ఏకశిలా పార్క్ వద్ద భారీ 'రైతు దీక్ష' చేపట్టనున్నామని లిబిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి బిజెపి జాతీయ నాయకులు గోలి మధుసూదన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం హనుమకొండ హంటర్ రోడ్ లోని బిజెపి జిల్లా కార్యాలయంలో లిబిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షులు కొలను సంతోష్ రెడ్డి ఆధ్వర్యంలో నవంబర్ 25న నిర్వహించనున్న మహా 'రైతు దీక్ష' విజయవంతం కొరకు సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా బిజెపి జాతీయ నాయకులు గోలి మధు సూదన్ రెడ్డి హాజరై దిశ నిర్దేశం చేశారు. ఈ సమావేశంలో బీజేపీ హనుమకొండ జిల్లా మాజీ అధ్యక్షులు శ్రీమతి రావు పద్మ రెడ్డి, కిసాన్ మోర్చ రాష్ట్ర నాయకులు మల్లాది తిరుపతి రెడ్డి, జగన్ మోహన్ రెడ్డి, పెద్ది మహేందర్ రెడ్డి, జిల్లా నాయకులు పుల్యాల రవీందర్ రెడ్డి, తీగల భరత్ గౌడ్, రవీందర్ యాదవ్, బుచ్చిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతు తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించి రైతులను మోసం చేస్తోందని, అన్నదాతలకు న్యాయం జరిగే వరకు బిజెపి పోరాటం ఆపదని ఈ సందర్భంగా తెలియజేస్తున్నాము.ఈ దీక్ష ద్వారా మా ప్రధాన డిమాండ్లు వరి ధాన్యానికి బోనస్ రైతులు పండించిన వరి ధాన్యానికి క్వింటాలుకు రూ. 500 బోనస్ వెంటనే చెల్లించాలి. రుణమాఫీ పూర్తి అమలు ప్రభుత్వం వాగ్దానం చేసిన రూ. 2 లక్షల రుణమాఫీని ఎటువంటి కొర్రీలు పెట్టకుండా, అర్హులైన రైతులందరికీ ఏకకాలంలో పూర్తిస్థాయిలో అమలు చేయాలి.కౌలు రైతులకు భరోసా వ్యవసాయంలో నష్టపోతున్న కౌలు రైతులను ఆదుకునేందుకు వారికి రైతు భరోసా మరియు ఇతర ప్రభుత్వ ఫలాలను వర్తింపజేయాలి.గిట్టుబాటు ధరపంటలకు మద్దతు ధరను పెంచి, రైతులకు గిట్టుబాటు ధర రూ. 150 పెంపు కల్పించాలి.ధాన్యం కొనుగోళ్లు కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణను వేగవంతం చేయాలి.కావున, రైతుల పక్షాన బిజెపి చేపట్టిన ఈ 'రైతు దీక్ష' కార్యక్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాకి చెందిన రైతులు, బిజెపి పార్టీ శ్రేణులు, కిసాన్ మోర్చా నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని, దీక్షను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# మహిళా ప్రగతితోనే తెలంగాణ ప్రగతి

### మహిళలకు ఇందిరా మహిళా శక్తి చీరలు,కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించిన.

### ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి

### జిల్లా కలెక్టర్ సత్యశారద.

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం నర్సంపేట నియోజకవర్గం కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారదతో కలిసి ఇందిరా మహిళా శక్తి చీరలు, కళ్యాణ లక్ష్మీ చెక్కులు అందించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సద్వినియోగం చేసుకొని మహిళలు తమకు అనుభవం, నైపుణ్యం ఉన్న రంగాలను ఎంచుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని సూచించారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం అనేక పథకాలను రూపొందించి అమలు చేస్తున్నామని అన్నారు.అదే విధంగా నియోజకవర్గంలోని అన్ని మండలాలకు చెందిన 317 మంది లబ్ధిదారులకు 3 కోట్ల 17 లక్షల విలువైన కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు అందించారు.కలెక్టర్ డాక్టర్ సత్య శారదా మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశాలంట్టిన "కోటి మహిళలు కోటీ శ్వరులు" లక్ష్యానికి ప్రతి మహిళా సంఘం ( భాగస్వామిగా మారాలని అన్నారు. మహిళల ఆర్థిక స్వావలంబన కోసం ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాలు గ్రామీణాభివృద్ధికి ఎంతో దోహదం చేస్తున్నాయని పేర్కొన్నారు. నర్సంపేట మండలంలో ఇప్పటికే పలు మహిళా సంఘాలు విశేష ఆర్థికాభివృద్ధి సాధించి విజయవంతమైన ఆదర్శంగా నిలిచాయి అని తెలిపారు. కొత్త ఆలోచనలు, వినూత్న వ్యాపార నమూనాలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని,



అలాంటి ప్రతీ మంచి ప్రయత్నానికి తగిన సహాయాన్ని అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని అన్నారు.అలాగే, సాలిడ్ వెస్ట్ మేనేజ్మెంట్ రంగంలో మహిళా సంఘాలు చూపుతున్న చొరవను ప్రశంసిస్తూ, ప్రస్తుతం ఒక మహిళా సంఘం మెగా టెక్స్టైల్ పార్క్కు ప్లాస్టిక్ వ్యర్థాల పంపిణీ చేస్తూ మంచి ఆదాయావకాశాలను సృష్టించుకున్న ఉదాహరణను వివరించారు. ఈ విధంగా ప్రతి గ్రామంలో మహిళా సంఘాలు స్థానిక వనరులను వినియోగించుకుని ఆదాయ వృద్ధికి దోహదపడాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈఓ రాంరెడ్డి,ఏపీడీ రేణుకాదేవి, నర్సంపేట మార్కెట్ కమిటీ ఛైర్మెన్ పాలయి శ్రీనివాస్, పీఏసీఎస్ ఛైర్మన్ రమణా రెడ్డి, అన్ని మండలాల తహశీల్దార్లు తదితరులు పాల్గొన్నారు.

# మాధన్నపేట చెరువులో చేపపిల్లల విడుదల చేసిన

**ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి, జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద .**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

నర్సంపేట నియోజకవర్గ కేంద్రంలోని మాధ న్నపేట చెరువులో చేప పిల్లలను ఆదివారం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్యశారద తో కలిసి శాసనసభ్యులు దొంతి మాధ వరెడ్డివిడుదల చేశారు. మొత్తం 6 లక్షల 81 వేల చేప పిల్లలు విడుదల చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలోని పెద్ద చెరువైన మాధన్నపేట మత్స్య సహకార సంఘ ంలోని ప్రతీ సభ్యుడు చేపల పెంపకం లో నైపుణ్యం పెంపొందించుకొని ప్రైవేట్ వ్యక్తు లకు చేపల ఉత్పత్తిని అప్పగించకుండా వారే నిర్వహించాలని కోరారు. మొత్తం 11 లక్షల 50 వేల విలువైన చేప పిల్లలు విడుదల చేసినట్లు తెలిపారు.జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల ఆర్థికాభివృద్ధిలో మత్స్యోత్పత్తి చాలా కీలక పాత్ర పోషిస్తుందని, ఈరోజు చేప పిల్లలను చెరువులో వదిలించడం ద్వారా స్థానిక మత్స్యకారుల ఆదాయం పెరగడమే కాకుండా, ప్రజలకు పోష కాహార భద్రతను కూడా మెరుగుపరచడం రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. ప్రభుత్వం చేపల పెంపకానికి అవసరమైన అన్ని రకాల సహాయాలు, ప్రోత్సాహకాలు అందిస్తోందని తెలిపారు.రైతులు, యువ కులు, మహిళా సంఘాలు ఈ కార్యక్ర మాలను సద్వినియోగం చేసుకుని, ఆదా యాన్ని పెంచుకోవాలన్నారు. ఈ కార్యక్ర



మంలో డీఆర్డీఓ రాంరెడ్డి , మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి ,మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్, స్థానిక ప్రజాప్రతి నిధులు, తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ కలెక్టరేట్లో ఘనంగా సత్య సాయి బాబా శత జయంతి వేడుకలు

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ఏర్పాటు చేసిన వారి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద ఆధ్వర్యంలో ఘనంగా నిర్వ హించడమైనది. ఆదివారం జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన భగవాన్ సత్యసాయి బాబా జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, సత్యసాయి ట్రస్ట్ భక్తులు,జిల్లా అధికారులు భక్తిశ్రద్ధలతో పూలమాలలు సమర్పించి ఘనంగా వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద మాట్లాడుతూ శ్రీ సత్య సాయి సేవా స్ఫూర్తి, ఆయన బోధించిన మానవతా విలువలను స్మరించుకుంటూ జిల్లాలో విద్యార్థులను సన్మార్గంలో నడిపించుటకు స్ఫూర్తి అనే కార్యక్రమాన్ని రిటైర్డ్ ఉద్యోగస్తులు జిల్లా అధికారులు నిర్వహిం చడం జరుగుతుందని ఇందులో సత్య సా యి భగవాన్ ట్రస్ట్ సభ్యులు పాల్గొని పిల్ల లకు సన్మార్గాన్ని బోధించాలని ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. భగవాన్ శ్రీ సత్య సాయి బాబా శత జయంతిని పురస్కరించుకొని సత్యసాయి ట్రస్ట్ వారు శ్రీ సత్య సాయి బాబా గురించి వారు చేసిన సేవలను 10 మందికి పంచే ప్రయ త్నంలో భాగంగా ఈరోజు వారి శత




జయంతి ఉత్సవం వేదికగా మారినం దుకు సంతోషాన్ని వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమానికి డిఆర్ఓ విజయలక్ష్మి జెడ్పి సీఈఓ రామ్ రెడ్డి డిపిఆర్ఓ ఆయుబ్ అలీ, స్పోర్ట్స్ అండ్ యూత్ ఆఫీసర్ సంబంధిత శాఖల జిల్లా అధికారులు కలెక్టరేట్ స్టాఫ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య తెలంగాణే లక్ష్యంగా ప్రభుత్వ స్పోర్ట్స్ పాలసీ





**క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తి పెంచుకోవాలి.మారథాన్ పోటీ నిర్వహణతో దేశవ్యాప్తంగా జిల్లా ఖ్యాతి.విజయ డెయిరీకి పూర్వవైభవం తీసుకువస్తాం.కాళోజి కళా క్షేత్రం వద్ద మారథాన్ ను ప్రారంభించిన రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆరోగ్య తెలంగాణ లక్ష్యంగా రాష్ట్ర ప్రభు త్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చి ందని రాష్ట్ర పశుసంవర్ధక, మత్స్య, పాడి పరి శ్రమ అభివృద్ధి, యువజన, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి అన్నారు.ఆదివారం ఉదయం నాయిని విశాల్ ఫౌండేషన్, క్రెడాయి వరంగల్, తెలంగాణ రన్నర్స్, కియాన్ ఇన్ ఫ్రా సంయుక్త ఆధ్వర్యంలో వరంగల్ ట్రైసిటీ హాఫ్ మారథాన్-2025ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ శివసేనా రెడ్డి, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, మేయర్ గుండు సుధారాణి, కుడా చైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, నిర్వాహకులు విష్ణువర్ధన్ రెడ్డి, తదితరుల సమక్షంలో హాఫ్ మారథాన్ పోటీలను ప్రారంభించారు.ఈ సందర్భంగా పశు సంవర్ధక, మత్స్య, పాడి పరిశ్రమ అభివృ ద్ధి, యువజన,క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ క్రీడల పట్ల ప్రతి ఒక్కరూ ఆసక్తిని పెంపొందించు కోవాల న్నారు. జీవితంలో సంతోషంగా ఉండాలని.. సంతోషంగా ఉంచాలని పేర్కొ న్నారు. క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేం దుకు, జాతీయ అంతర్జాతీయ స్థాయిలో క్రీడాకారులను రాణించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ పాలసీని తీసుకువచ్చిం దన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రంలో క్రీడలు, క్రీడాకారులను ప్రోత్స హించే విధంగా కృషి చేస్తున్నారని పేర్కొ న్నారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉండేం దుకు క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. హనుమకొండలో నిర్వహిస్తున్న మారథాన్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా వ్యాప్తించాలని అన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో క్రీడా కారులను ప్రోత్సహించే విధంగా రాష్ట్రం లోనే 4వ క్రీడా పాఠశాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి జిల్లాకు కేటాయించారని తెలిపారు. యువత, విద్యార్థులు చిన్న చిన్న సమస్యలకే ఒత్తిడి, న్యూనతకు లోనవుతున్నారని అన్నారు. మత్తు వదిలి మైదానాలకు చేరాలని సూచించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సంకల్పంతో క్రీడా పాలసీని అమలు చేస్తున్నారని, దీం తో రాష్ట్రంలోని వేలాది మైదానాలను క్లీన్ చేస్తున్నామని పేర్కొన్నారు. క్రీడాకారులను తీర్చిదిద్దే విధంగా అంతర్జాతీయ కోచ్ లను తీసుకువచ్చి క్రీడల్లో విద్యార్థులు, యువత రాణించే విధంగా ప్రోత్సహిస్తు న్నామని పేర్కొన్నారు. ఇక్కడినుండే దేశా నికి, అంతర్జాతీయ స్థాయి క్రీడల్లో పాల్గొ నేలా చేస్తామన్నారు.మారథాన్ లో పాల్గొం టున్న క్రీడాకారులు నీలిరంగు టీ షర్టులు ధరించి పరిగెడుతుంటే వరంగల్ కు బ్లూ పెయింట్ వేసినట్టు ఉందన్నారు. మార థాన్ నిర్వహణతో మంచి వాతావరణాన్ని జిల్లా నుండి రాష్ట్రానికి తద్వారా దేశానికి పరిచయం చేసినట్లయిందని అన్నారు. తాను రంజీ గేమ్స్ ఆడుతున్న సమయంలో తన తల్లిదండ్రులు ఎందుకు ఆటలాడు తున్నావని తిట్టేవారని, ఇప్పుడున్న పరిస్థి తుల్లో తమ పిల్లలు ఎందుకు ఆటలు ఆడడం లేదని తల్లిదండ్రులు బాధపడు తున్నారని అన్నారు. తమ పిల్లలను క్రీడల్లో రాణించే విధంగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలని కోరారు. విజయ డెయిరీకి పూర్వ వైభవం తీసుకువస్తా మన్నారు. దాదాపు 35 కోట్ల రూపా యలతో విజయ డెయిరీని అభివృద్ధి చేస్తామని ప్రకటించారు.నాయిని విశాల్ ఫౌండేషన్, ఇతర సంస్థల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున మారథాన్ నిర్వహించి నందు కు ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, తదితరులకు అభినందనలు తెలిపారు. సందర్భంగా వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లా డుతూ మారథాన్ లో పాల్గొనేందుకు వేలా దిమంది వచ్చారని, పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. మారథాన్ నిర్వ హణతో జిల్లాకు మంచి పేరు వచ్చిందని అన్నారు. ఇదే స్ఫూర్తితో రాష్ట్రంలోని మిగ తా జిల్లాల్లో కూడా నిర్వహించేందుకు ఆసక్తి ని చూపిస్తున్నారని తెలిపారు. మార థాన్ నిర్వహణలో సహకరించిన స్పాన్స ర్లకు ధన్యవాదాలు తెలిపారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల ఆరోగ్యమే ముఖ్యమని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, క్రీడల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి స్పోర్ట్స్ ను ప్రోత్సహిస్తు న్నారని పేర్కొన్నారు. వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు మాట్లాడుతూ జిల్లాలో మంచి కార్యక్రమం నిర్వహించడం చాలా సంతోషంగా ఉందన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫుట్ బాల్ ప్లేయర్, మంత్రి వాకిటి శ్రీహరి రంజీ ప్లేయర్ అని అన్నారు. ప్రతి ఒక్కరూ ఒత్తిడిని ఎదుర్కొ నేందుకు ఇలాంటి స్పోర్ట్స్ ఈవెంట్లు దోహదపడతాయన్నారు. రానున్న రోజుల్లో మరింత మంది ఇలాంటి ఈవెంట్లలో పాల్గొనాలని కోరారు. ఈ సందర్భంగా వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మాట్లాడుతూ చారిత్రక వరంగల్ నగరంలో దాదాపు మూడు వేలమంది పాల్గొంటున్న మారథాన్ ఈవెంట్ ను నిర్వహించడం మనందరికీ గర్వకారణం అని పేర్కొన్నారు. మారథాన్ నిర్వహణతో జిల్లాఖ్యాతి మరింత వ్యాప్తి చెందుతుం దన్నారు. సమావేశం అనంతరం 5కె మారథాన్ ను రాష్ట్ర మంత్రి వాకిటి శ్రీహరి జెండా ఊపి ప్రారంభించి పరుగులో మంత్రి, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాయల చైర్మన్ అజీజ్ ఖాన్, మాజీ మేయర్ ఎర్రబెల్లి స్వర్ణ, క్రెడాయి ప్రతినిధులు, రాష్ట్రంలోని జిల్లాలతో పాటు దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అథిలెట్స్ 5, 10, 21 కె రన్ మారథాన్ లో పాల్గొన్నారు.

# భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి

**వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

కుడా కార్యాలయంలో భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులు,వాటి పురోగతి, సుందరీకరణ పనులతో పాటు రోప్ వే, గ్లాస్ బ్రిడ్జ్ వే ఏర్పాటు పై కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహశబరీష్ జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధి కారులతో ఎమ్మెల్యే సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా నాయిని మాట్లాడుతూ హనుమకొండ భద్రకాళి ఆలయ మాఢ వీధుల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నా యిని రాజేందర్ రెడ్డి అన్నారు. ఆదివారం హనుమకొండలోని కుడా కార్యాలయంలో భద్రకాళి మాఢ వీధుల నిర్మాణ పనులు, వాటి పురోగతి,సుందరీకరణ పనులతో పాటు రోప్ వే, గ్లాస్ బ్రిడ్జ్ వే ఏర్పాటు పై కుడా ఛైర్మన్ ఇనగాల వెంకట్రామ్ రెడ్డి, హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్, జిడబ్ల్యూఎంసి కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, వివిధ శాఖల అధికారులతో ఎమ్మెల్యే సమీక్షా సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా భద్రకాళి ఆలయం మాఢ వీధుల నిర్మాణానికి చేపట్టాల్సిన చర్యలు, సుందరీకరణ పనులు, కాకతీయ మ్యూజికల్ గార్డెన్, ఏర్పాటు చేయనున్న రోప్ వే, గ్లాస్ బ్రిడ్జి వే అంశాలను సమావేశంలో చర్చించారు. నిర్మాణ, సుం దరీకరణ పనులకు సంబంధించి పవర్



పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరి ంచారు. ఈ సందర్భంగా వరంగల్ పశ్చి మ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ భద్రకాళి ఆలయ మాఢ వీధుల విస్తరణ పనులకు ఉన్న అడ్డం కులను తొలగించి పనులు పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచిం చారు. ఈ సమావేశంలో హనుమకొండ ఆర్డిఓ రాథోడ్ రమేష్, కుడా సిపిఓ అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, హనుమకొండ తహసీల్దార్ రవీందర్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# డిసిసి అధ్యక్షుడిగా నియమితులైన మహమ్మద్ అయూబ్

**ఘనంగా సన్మానించిన 42వ డివిజన్ కాంగ్రెస్ నాయకులు.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ఆదివారం రంగసాయిపేట 42వ డివిజన్ కాంగ్రెస్ పార్టీ నాయకులు డిసిసి అధ్యక్షులు మొహమ్మద్ అయూబ్ ని ఘనంగా సన్మానించడం జరిగింది. వరంగల్ తూర్పు నుండి కాంగ్రెస్ పార్టీ క్రియాశీల కార్యకర్తగా మొదటి నుండి పార్టీ శ్రమించి కష్టపడి పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన ఫలితంగా పార్టీ గుర్తించి పదవి ఇచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కి రాష్ట్ర అటవీ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ కి మాజీ ఎమ్మెల్సీ కొండా మురళీధర్ రావుకి ప్రత్యేకమైన కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఈ సన్మాన కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ కేడల జనార్దన్ మాజీ కార్పొరేటర్ కేడల పద్మ 42 వ డివిజన్ మాజీ డివిజన్ అధ్యక్షులు కర్ర కుమార్, డివిజన్ నాయకులు దామర కొండ కర్ణాకర్, కలకోట్ల రమేష్, కాంగ్రెస్ పార్టీ మహిళా నాయకురాలు కానుగంటి పద్మావతి, బక్కి కల్పనా, అంబటి రామ, వనం లావణ్య, నేరెళ్ల అరుణ, అడుప లలిత, చిట్ల హేమలత, కందగట్ల మమత, ఉప్పునూతల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల అత్యుత్సాహం

**పర్వతగిరి మండలం గోపనపల్లిలో విచిత్ర ఘటన.**

వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.

ప్రభుత్వం మంజూరు చేసిన రేషన్ కార్డులకు బదులు గ్రామ పార్టీ అధ్యక్షుడు ఫోటోతో ప్రైవేట్ రేషన్ కార్డును పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులుకాంగ్రెస్ పార్టీ నాయకుల ఫోటోలతో ముద్రించిన రేషన్ కార్డుల పంపిణీ పై స్పందించని అధికార యంత్రాంగం. ప్రైవేట్ రేషన్ కార్డులు ప్రింట్ చేసి పంపిణీ చేసిన గోపనపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు నాగార్జున పై చర్యలకు డిమాండ్ చేస్తున్న ప్రతిపక్షాలు













Printed, Published and Owned by GUNTOJ VISHNU MURTHY, Printed at V.M. PRINTERS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana. Published at V.M. PUBLICATIONS Plot No. 08, Shiva Shankar Colony, Kuntloor, (V) Abdulpurmet (M), Ranga Reddy District, Telangana State. Pin:501505, Editor, GUNTOJ VISHNU MURTHY, RNI NO: APTEL/31957/2009:Cell No: 9676549223.

# ఎం.వెంకటాయపాలెంలో కాంగ్రెస్‌కు కొత్త ఊపు

## తుంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో 50 కుటుంబాల చేరిక

**ఖమ్మం రూరల్, నీలగిరి వార్త నవంబర్ 23:**

పాలేరు నియోజకవర్గం ఖమ్మం రూరల్ మండలం ఎం. వెంకటాయపాలెం గ్రామంలో ఆదివారం జరిగిన కార్యక్రమంలో పలు పార్టీలకు చెందిన 50 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ ఆఫీస్ ఇంచార్జ్ తంబూరు దయాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఈ చేరికలు జరిగాయి. చేరిక సభలో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, రూరల్ మండల అధ్యక్షుడు కళ్లెం వెంకటరెడ్డి, అజ్మీర అశోక్ నాయక్, కందుకూరి వెంకట్ నారాయణ, తిప్పిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, నాగమణి, బేతంపూడి రాయుడు, నాగండ్ల ఉపేందర్, కొమ్ము వెంకన్న, కొమ్ము నాగయ్య, వడ్లమూడి భాస్కర్, మద్దెల నాగయ్య, బేతంపూడి మధు, రామగిరి సత్యం, పడియాల వెంకట్ నారాయణ, జంపయ్య, రాజు, సుందర్ రావుతో పాటు స్థానిక నాయకులు, కార్యకర్తల పాల్గొన్నారు.



# వైరా ఏసీపీగా పి. శ్రీనివాస్ నియామకం

**వైరా నీలగిరి వార్తబీ/**



వైరా అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్( ఏసీపీగా) పి. శ్రీనివాసును నియమిస్తూ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆయన రేపు బాధ్యతలు స్వీకరించు నున్నారు. ఈ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేశారు

# రోడ్డు ప్రమాదాన్ని సృష్టించి ఆటో

## దొంగతనం.-అసలు విషయం ఏమిటంటే

**నీలగిరి వార్త వైరాబీ/**

దొంగతనాలు చేసి విధానం రోజురోజుకు పుంతల తొక్కుతుంది దొంగలు వారికున్న అపార మేదస్సుతో సరికొత్త దొంగతనాలు చేస్తున్నారు వైరాలో శివారు ప్రాంతంలో ఉన్న శాస్త్ర నగర్లో. జాతీయ రహదారిపై శనివారం రాత్రి జరిగిన వినూత్న దొంగతనం ఆలస్యంగా వచ్చింది. దొంగలే. రోడ్డు ప్రమాదాన్ని సృష్టించి ఆపై ఒక ఆటో యజమాని. బెదిరించి పోలీస్ స్టేషన్లో చోరీ చేశారు. నీలగిరి వార్తకు అందిన వివరాల ప్రకారం కొనిజర్ల మండలం కొత్త కాచారం గ్రామానికి చెందిన తాలూరి రమేష్ వైరా మండలం. స్టేజి పినుపాక గ్రామంలో నివసిస్తూ ఆటో తోలుతూ జీవనం కొనసాగిస్తున్నారు శనివారం సాయంత్రం. ఖమ్మం ఆటో కిరాయికి వెళ్లిన. రమేషు తిరిగి వస్తు వైరాలో. అయ్యప్ప క్షేత్రం సమీపంలోని. శాస్త్ర నగర లో రోడ్డు ప్రక్కన ఆటో ఆపాడు. ఆ సమయంలో. గుర్తుతెలియని ఇద్దరు దొంగలు ద్విచక్ర వాహనంపై వెనుక నుంచి వచ్చి ఆ ఆటోను ఢీకొట్టారు. అనంతరం రమేష్ తో ఆ ఇద్దరు దుండగులు వివాదానికి దిగి ఆటో తాళాలను లాక్కున్నారు . నువ్వు రోడ్డు పక్కనే ఆటో పార్కింగ్ చేయడం వల్ల తాము రోడ్డు ప్రమాదానికి గురయ్యామని బెదిరించారు. అదే సమయంలో సదురు ఇద్దరు దుండగులకు. ఫోన్ చేయడంతో మరో ముగ్గురు వ్యక్తులు వచ్చి ఆటోను. పోలీస్ స్టేషన్ కు వెళ్తామని చెప్పి అపహరించారు .అయితే. తన ఆటో పోలీస్ స్టేషన్కు తీసుకువెళ్తారని రమేష్ భావించారు. వెంటనే పోలీస్ స్టేషన్కు వెళ్లిన రమేష్ కు అక్కడ ఆటో కనిపించకపోవడంతో. చోరీ జరిగిందని విషయాన్ని నిర్ధారించుకొని కొనిజర్ల పోలీ సులకు. ఫిర్యాదు చేశారు తనతో దుండగులు హిందీ , తెలుగు ,భాషల్లో మాట్లాడారని వారు బీహార్ కి చెందిన దొంగలుగా అనుమానం కలుగుతుందని బాధితుడు రమేష్ తెలిపాడు




# మరాఠీ మహాసంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో

## బిజెపి నేత రాంచందర్ రావు కు ఘన సత్కారం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

బిజెపి తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్. రాంచందర్ రావు ను మరాఠీ మహాసంఘ్ తెలంగాణ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి అభినందించారు. మరాఠీ మహాసంఘ్ తెలంగాణ వ్యవస్థాపక అధ్యక్షుడు మనోజ్ మొగల్గిద్ది, వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ దేశ్‌పాండే నేతృత్వంలో తెలంగాణ సారస్వత్ పరిషత్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాంచందర్ రావు ను పలువురు నేతలు, కార్యకర్తలు, అభిమానులు సన్మానించారు. మరాఠీ సాహిత్య పరిషత్, మరాఠీ గ్రంథ్ సంగ్రహాలయ, తత్వ ఆర్ట్స్, సోహం థియేటర్ మరియు ఇతర ప్రముఖ మరాఠీ సంస్థలు రాంచందర్ రావును ఆయన విశిష్ట ప్రజా సేవ మరియు సమాజానికి చేసిన కృషికి సంయుక్తంగా సత్కరించాయి. ఈ కార్యక్రమంలో బిజెపి గోల్కొండ జిల్లా అధ్యక్షుడు టి. ఉమా మహేంద్ర, బజరంగ్ సేన తెలంగాణ అధ్యక్షుడు ఎన్.ఆర్. లక్ష్మణ్ రావుతో సహా అనేక మంది ప్రముఖులు, మరాఠీ సమాజానికి చెందిన ప్రముఖులు పాల్గొన్నారు. శ్రీ మ్యూజికల్ గ్రూప్ నిర్వహించిన ఉత్సాహభరితమైన సంగీత కార్యక్రమంతో వేడుక ముగిసింది. వేడుకలకు పండుగ సాంస్కృతిక స్పర్శను జోడించిన శ్రావ్యమైన మరాఠీ మరియు హిందీ పాటలను ప్రదర్శించారు.




# నగరంలోని గోవిందరాజుల గుట్ట గోవిందాంద్రి గోశాల ప్రాంగణంలో

## వికాస తరంగిణి సామాజిక సేవలపై అవగాహన సదస్సు.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

ఆదివారం రోజున శ్రీ గోవిందాద్రి గుట్ట గోశాల లో శ్రీశ్రీశ్రీ త్రిదండి చిన్న శ్రీమన్నారాయణ రామానుజ జీయర్ స్వామి వారి మంగళ శాసనాలతో సాయంత్రము 6 గంటలకు ఉమ్మడి వికాస తరంగిణి గోవిదాద్రి గోశాల అర్చక స్వామి మహిళలు మణుల ఆధ్వర్యంలో అధ్యక్షులు డాక్టర్ బచ్చు.రాధాకృష్ణ అధ్యక్షతన సామాజిక సేవా కార్యక్రమాలపై అవగాహన సదస్సు ఘనంగా జరిగింది, తోలుత గోశాల గోవులకి గ్రాసం అందించడం, మార్గశిర మాసం సాయంవేల విష్ణుమూర్తి పూజించు వేల గోవు ప్రత్యక్ష దైవం అని శ్రీ బచ్చు.రాధాకృష్ణ తన మాటలో చెప్పారు సేవలో భాగంగా వికాస తరంగిణి వారి యువ వికాస్, ఆరోగ్య వికాస్, ప్రజ్ఞ, సంస్కార వికాస్, విద్యార్థులకు వేద పాఠశాల నిర్వహణ సూపర్ స్పెషలిటీ హాస్పటల్ నిర్వహణ మహిళలపట్ల ఆరోగ్యం పై శ్రద్ధ క్యాన్సర్ పై ఉచిత చికిత్స, సామాజిక వర్గాల మధ్య అసమానతలు తొలగాలని సమానత్వం తో జగదాచార్య స్వామి వారి సంకల్పము సమతా మూర్తి స్థాటు ఆఫ్ ఈక్వాలిటీ మానవ సేవే సర్వ ప్రాణి సేవగా అందరు దైవ సేవలో సమాజ సేవ ఆర్థులకి సహాయ చెయ్యాలని చెప్పారు...ఆలయ ప్రధాన అర్చకులు వరయోగుల శ్రీనివాస్ స్వామి మాట్లాడుతూ వికాస తరంగిణి మా గుట్ట అర్చకులు మహిళలలు సుమారు 100 పైగా సభ్యత్వం తీసుకుంటామని చెప్పారు, ఇట్టి కార్యక్రమం లో దేవస్థానం అర్చక బృందం గోశాల అర్చక బాధ్యులు




వరయోగుల. లక్షణ స్వామి గో సంరక్షణ తో నిర్వహణ గ్రాసం ప్రతి రోజు గో సేవకు అందరు రావాలని గోవు ప్రత్యేక్ష దైవంగా చెప్పారు, పెద్దలు దాస్యం. రంగనాథ స్వామి నర్సంపేట వికాస తరంగిణి కార్యదర్శి మాట్లాడుతు వికాస తరంగిణి గుట్ట అర్చక బృందం మహిళలు వరంగల్ వేదిక చేరడం పరిపూర్ణత చేరుకున్నదని చెప్పారు, కార్యక్రమం లో వారి వారి మాటల్లో పాల్గొన్నారు, మండల భూపాల్, చెన్నూరు. నటరాజ్, లక్క ధనలక్ష్మి, ముసిపట్ల. శ్రీదేవి, బల్సు కూరి. వాని, యాల. అరుణ, ఉప్పుల. సుజాత, వరయోగుల. ప్రసాద్, వెంకటేశ్వర్లు, హరిప్రసాద్ తదితరులు పాల్గొని కార్యక్రమం సుసంపన్నం చేశారు.

# మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి

## రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

భీమదేవరపల్లి మండలం ములుకనూరు లో మహిళా సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను పంపిణీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ హనుమకొండ రాష్ట్రంలోని మహిళల అభివృద్ధి, సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఆదివారం హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం ములుకనూరులోని రైతు వేదికలో ఇందిరా మహిళా శక్తి చీరల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూతెలంగాణ ప్రభుత్వం పక్షాన 18 సంవత్సరాల పైన ఉన్న మహిళలందరికీ సారే చీరలను అందిస్తుందన్నారు. సిరిసిల్ల లో నాణ్యమైన చీరలను రాష్ట్ర ప్రభుత్వం తయారు చేయించిందన్నారు. మహిళలకు ఐక్యత కి చిహ్నంగా ఈ చీరలు ఉపయోగపడనుందన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం మహిళలకు అనేక పథకాలు అమలు చేస్తుందని పేర్కొన్నారు. మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సహకారంతో పెట్రోల్ బంకులు, సోలార్ పవర్ ప్లాంట్, ఆర్టీసీ బస్సులకు యజమానులవుతున్నారని తెలిపారు. మహిళలకు ఆర్థికంగా నిలదొక్కుంటారనే సంకల్పం తో ప్రభుత్వం ఈ కార్యక్రమాలు ప్రభుత్వం చేస్తుందన్నారు. మహిళలకు వడ్డీలేని రుణాలు ప్రభుత్వం అందిస్తుందని పేర్కొన్నారు. ఇటీవల ఎల్కతుర్తి లో మెడికల్ క్యాంప్ ఏర్పాటు చేశామని, భీమదేవరపల్లి లో కూడా త్వరలో మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఎంఎన్జే కాన్సర్ హాస్పిటల్ నుండి మండలంలో కాన్సర్ స్క్రీనింగ్ టెస్ట్ లు,కరీంనగర్ లయన్స్ క్లబ్ నుండి కంటి పరీక్షలు నిర్వహిస్తామన్నారు. మహిళలు, వారి కుటుంబాలు ఆరోగ్యంగా ఉండాలననే స్టీల్ బ్యాంక్ పంపిణీ చేశామని చెప్పారు. ప్రభుత్వం ఇంటింటికి చేసిన సర్వే లో ఉన్నత స్థాయిలో ఉన్న కుటుంబాలు ఆ స్థాయికి చేరుకోవడానికి గల కారణాలు చూస్తే ఆ ఇంట్లో ఉన్నత చదువులు చదివిన వారు ఉంటేనే ఆ ఇల్లు అభివృద్ధి చెందిందనే విషయం తేలిందన్నారు. మీరు తిన్నా తినకున్న మీ పిల్లలను మంచిగా చదివించాలని కోరారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ప్రభుత్వం తరుపున అనేక కార్యక్రమాలు అమలు చేస్తున్నామని తెలిపారు. భీమదేవరపల్లి , ఎల్కతుర్తి సెరీ కల్చర్ హబ్ గా ఉండేది దానిని పట్టు కోల్పోకుండా మరింత అభివృధి చేసేలా కృషి చేస్తామన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని, అప్పుడే ఆ ఇల్లు అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఇందిరమ్మ ఉక్కు మహిళ అని, ఆమె కుటుంబాన్నే కాదు దేశాన్ని ఐక్యంగా నడిపిందని పేర్కొన్నారు. ఇందిరమ్మ స్ఫూర్తితో మనమంతా ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు.




భీమదేవరపల్లి ఎల్కతుర్తి మధ్య సీసీఐ ఆధ్వర్యంలో పత్తి కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామని, పత్తి విక్రయించేందుకు వరంగల్ ఎనుమాముల మార్కెట్ కు వెళ్లకుండా ఇక్కడే కొనుగోలు కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తెచ్చా మాన్నారు. మహిళా సంఘాలు ఇంటింటికి వెళ్ళి బొట్టు పెట్టీ సారే అందించాలని సూచించారు. మహిళలు ఆర్థికంగా ఎదగాలని ఆరోగ్యంగా ఉండాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ మహిళల ఆర్థిక ప్రగతికి రాష్ట్ర ప్రభుత్వం వివిధ కార్యక్రమాలను అమలు చేస్తుందన్నారు. జిల్లాలో సెరికల్చర్ యూనిట్లను మహిళా సమాఖ్యల ద్వారా ప్రారంభిస్తున్నామని పేర్కొన్నారు. మహిళా సమాఖ్యలు వరి ధాన్యం కొనుగోలు మాత్రమే చేసేవారని, కానీ ఇప్పుడు మహిళలకు ప్రత్యేక గుర్తింపు రావాలని ఉద్దేశంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత నాణ్యతతో చీరలను తయారు చేయించి అందిస్తుందన్నారు. 18 ఏళ్ల పైబడిన ప్రతి మహిళకు ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపట్టిందన్నారు. మహిళలు భిన్న రంగాల్లో రాణించాలని ఆకాంక్షించారు. జిల్లాలో మహిళల కోసం వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మహిళ సంఘాల సభ్యులకు ఇందిరమ్మ చీరలను రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్, జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ మేన శ్రీను, స్థానిక తహసిల్దార్ రాజేష్, ఎంపీడీవో వీరేశం, ఎల్కతుర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ సంతాజీ , వైస్ చైర్మన్ స్రవంతి, పలువురు అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా నాయకుడు మక్కాన్ సింగ్ రాజ్ ఠాగూర్ కి మళ్లీ డిసిసి పగ్గాలు

## జిల్లా అభివృద్ధికి బలమైన పునాది

## కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘంటసాల నాగరాజు

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 :**



పెద్దపల్లి జిల్లా డిసిసి అధ్యక్షుడిగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్రాజ్ ఠాగూర్ మళ్లీ నియమితులైన సందర్భంగా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఘంటసాల నాగరాజు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాగరాజు మాట్లాడుతూ, "అభివృద్ధి ప్రధాత, ప్రజా నాయకుడు అయిన రాజ్ ఠాగూర్ కి పార్టీ అధిష్టానం మరోసారి పూర్తి నమ్మకంతో బాధ్యతలు అప్పగించడం అత్యంత ఆనందకరం. పెద్దపల్లి జిల్లా అభివృద్ధి, ప్రజాసేవ, కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి మీరు చూపుతున్న నిబద్ధతకు ఇది సరైన గుర్తింపు" అని అన్నారు.ప్రజల సమస్యలను పరిష్కరించడం, యువతకు దిశానిర్దేశం చేయడంలో ఠాగూర్ నాయకత్వం ఆదర్శప్రాయమని ఆయన తెలిపారు.డిసిసి అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరించిన మీ నాయకత్వంలో జిల్లా మరింత అభివృద్ధి దిశగా పయనిస్తుంది అనడంలో ఎటువంటి సందేహం లేదు అని విశ్వాసం వ్యక్తం చేశారు."మీ కొత్త బాధ్యతల్లో మరిన్ని విజయాలు సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను" అని నాగరాజు అన్నారు. చివరిగా,డిసిసి అధ్యక్షుడి పదవిని ఠాగూర్ అలంకరించడం కాంగ్రెస్ శ్రేణుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపిందని ఆయన పేర్కొన్నారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన డాక్టర్ వన్నాల వెంకటరమణ

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త.**

హసన్ పర్తి లోని సాయిని గార్డెన్స్ లో భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు శనిగరం విజయకుమార్ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బిబిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ వన్నాల వెంకటరమణ ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గంట రవి , జిల్లా ప్రధాన కార్యదర్శి భాకం హరి శంకర్ , జిల్లా ఎస్సీ మోర్చా అధ్యక్షులు మార్టిన్ లుతార్ , కనుకుంట్ల రంజిత్ ,రఫీ తదితరులు పాల్గొ న్నారు.





# మరోసారి జిల్లా కాంగ్రెస్ అధినేతగా ప్రజానాయకుడు మక్కాన్ సింగ్

## పనితనానికి గుర్తింపే రాజ్ ఠాకూర్ నియామకం

## రామగుండం పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఈదునూరి హరిప్రసాద్

**నిలగిరి వార్త , పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 :**

కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన జిల్లా స్థాయి మార్పు చేర్పుల ప్రక్రియలో భాగంగా రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మరోసారి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా నియమితులయ్యారు. ఈ సందర్భంగా రామగుండం పట్టణ కాంగ్రెస్ నాయకులు ఈదునూరి హరిప్రసాద్ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ ఘనంగా సంబరాలు నిర్వహించారు.ఈ సందర్భంగా హరిప్రసాద్ మాట్లాడుతూరెండవసారి జిల్లా అధ్యక్ష పదవికి రాజ్ ఠాకూర్ నియామకం పనితనం, నాయకత్వ నైపుణ్యానికి అధికార పార్టీ ఇచ్చిన పెద్ద గుర్తింపు అని పేర్కొన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ పార్టీ బలోపేతం కోసం రాజ్ ఠాకూర్ అహర్నిశలు శ్రమించి, నాయకులు%–%కార్యకర్తలను ఐక్యంగా నడిపిస్తూ, పెద్దపల్లి జిల్లాను తెలంగాణలో అగ్రభాగాన నిలిపే పనిలో ముందుండారని తెలిపారు. అలాగే ఏ ఎన్నికలు వచ్చినా కార్యాచరణకు రూపకల్పన చేసి, ప్రజల్లో చైతన్యం నింపి కాంగ్రెస్ పార్టీ విజయపథంలో నడిపిన కీలకశక్తి అని అన్నారు. ఇటువంటి నేతకు మరోసారి బాధ్యతలు అప్పగించడం కాంగ్రెస్ పార్టీ దూరదృష్టికి నిదర్శనం అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రామగుండం పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సోమవారం నాలుగు గ్రామాలకు విద్యుత్ అంతరాయము

**రాజోలు నవంబర్ 23 నిలగిరి వార్త**

సోమవారం నాలుగు గ్రామాలకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉందని రాజోలు విద్యుత్ సహాయ డివిజనల్ అధికారి తెలిపారు. 24-11-2025 వ తేదీ సోమవారం ఉదయం 09:00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు 33/11కె. వి. లైన్ పొన్నమండ సబ్ స్టేషన్ పరిధిలో ఆర్. డి. ఎస్. ఎస్. వర్క్స్ జరుగనున్నందున రాజోలు మండలంలోని గ్రామాలైన పొన్నమండ, చింతలపల్లి, కాట్రేనిపాడు, మెరకపాలెం, కూనవరం మరియు ములికిపల్లిలో విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని, వినియోగదారులు సహకరించాలని రాజోలు సహాయ డివిజనల్ విద్యుత్ అధికారి (ఎ డి ఇ) బి. వెంకట కృష్ణ రాజా పేర్కొన్నారు.

# వీఆర్వోలు..వీఆర్ఏల సేవలను గుర్తించి పునర్నియామకం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కాంగ్రెస్ ప్రభుత్వానికి ఉద్యోగుల కృతజ్ఞ తలు..ప్రభుత్వం వీఆర్ఓలు, వీఆర్ఏలను అవినీతి ఆరోపణలతో ముద్ర వేస్తూ రెవెన్యూ వీఆర్వో వ్యవస్థను పూర్తిగా రద్దు చేసిన విషయం తెలిసిందే.నిర్ణయం గ్రామ స్థాయిలో ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేస్తూ నిన్నటివరకు నిశ్శబ్ధంగా సేవలు అందించిన చిన్న ఉద్యోగుల హృద యాలను తీవ్రంగా కలిచివేసింది వివిధ శాఖలకు బదిలీలు చేయడం వల్ల వారి ఉద్యోగ భవిష్యత్తు అనిశ్చితిలో పడింది పరిస్థితుల్లో కొత్తగా వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వీఆర్వోలు, వీఆర్ఏల సేవలను గుర్తించి మళ్లీ గ్రామ పరిపాలన అధికా రులుగా నియమించడం ఉద్యోగుల్లో నూతన ఆశను కలిగించింది.నిర్ణయానికి వీఆ ర్వోల తరఫున ప్రభుత్వానికి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేశారు.ఒక కీలక సమస్య ఇప్పటికీపరిష్కారదశలోనే ఉంది రెవెన్యూవిఆర్వోవ్యవస్థ రద్దు సమ యంలోఇతరడిపార్ట్మెంట్లకు జూనియర్ అసిస్టెంట్లుగా బదిలీ అయిన ఉద్యోగు లుతిరిగి రెవెన్యూ శాఖకు వచ్చినప్ప టికీ,అక్కడ చేసిన సర్వీస్‌ను ప్రస్తుతం పరిగణలోకి తీసుకోవడం లేదు. దీనివల్ల పదోన్నతుల విషయంలో తీవ్రమైన అన్యా యంజరుగుతుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.వీఆర్వోలు ప్రారంభం నుండే రెవెన్యూ శాఖలో సేవలందించిన ఉద్యోగు లైనందున, తమ గత సర్వీసును న్యాయ బద్ధంగా లెక్కించవలసినదిగా ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈమేరకుఉద్యోగులు తమ విజ్ఞాపన పత్రాన్ని టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ కి టీఎన్జీవో జిల్లా అధ్యక్షుడు దారం శ్రీనివాస్ రెడ్డి ద్వారా అందజేశారు.టీఎన్జీవోస్ రాష్ట్ర అధ్యక్షుడు మారం జగదీశ్వర్ స్పందన సందర్భంగా మారం జగదీశ్వర్ మాట్లా డుతూ, “మీ ఆవేదనలో పూర్తి న్యాయం ఉంది. గ్రామ ప్రజలకు అండగా ఉండి ప్రజా సేవను నిర్వర్తించేది గ్రామ పరిపా లన అధికారులు. రెవెన్యూ వ్యవస్థలో మీకు ఉన్న అనుభవం అమూల్యం. గత సర్వీ



సును పరిగణలోకి తీసుకుని పదోన్నతులు వచ్చేలా ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి మీకు న్యాయం జరిగేలా కృషి చేస్తాను. ప్ర జా సంక్షేమ పథకాలను సమర్థంగా అవ లు చేయడంలో మీ పాత్రను ప్రభుత్వం గుర్తించేలా నివేదిక అందిస్తాను” అని అన్నారు.ఉద్యోగుల ప్రధాన డిమాండ్లు గత ప్రభుత్వం కారణంగా కోల్పోయిన సర్వీసును పరిగణలోకి తీసుకోవాలి.ఇతర డిపార్ట్మెంట్లలో జూనియర్ అసిస్టెం ట్లుగా పనిచేసిన సేవా కాలాన్ని లెక్కించాలి. పదోన్నతుల విషయంలో పూర్తిన్యాయం కల్పించాలి.గ్రామస్థాయిలో ప్రజలకు చేరువగా పనిచేసే ఉద్యోగుల అనుభవాన్ని గౌరవించాలి.గతంలో ఉన్న 60 ,40 జీవోను సవరించి 50, 50 జీవో తీసుకువచ్చి మాకుసమన్యాయంచేయాలని కోరారు కార్యక్రమంలో టీఎన్జీవోల జిల్లా అధ్యక్షులు దారం శ్రీనివాస్ రెడ్డి కార్యదర్శి సంగం లక్ష్మణ్ రావ్ రాగి శ్రీనివాస్ గంగారపు రమేష్ పోలు కిషన్ గ్రామ పరిపాలన అధికారులు నారాయణ గాలి బాలాజీ పున్న పరిశయ్య పిట్టల దుర్గ ప్రసాద్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# డీసీసీ అధినేతగా మళ్ళీ మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్

## అంతర్గాంలో కాంగ్రెస్ సంబరాలు

**నిలగిరి వార్త, పెద్దపల్లి ప్రతినిధి నవంబర్ 23 :**

రామగుండం ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ రెండవసారి పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా ఎన్నికైన సందర్భంగా, అంతర్గాం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ శ్రేణులు ఘనంగా సంబరాలు చేసుకున్నారు. ?ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ, అభివృద్ధి పనులు చేపడుతున్న ఎమ్మెల్యేపై సోషల్ మీడియాలో ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని తీవ్రంగా ఖండించారు. మా ఎమ్మెల్యే టార్గెట్ రామగుండం అభివృద్ధి మాత్రమే అని స్పష్టం చేశారు. ?వందల కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, దేవాలయాల నిర్మాణం ఇలాగే కొనసాగితే, ప్రతిపక్షాలకు భవిష్యత్తులో రాజకీయ నిరుద్యోగం తప్పదని హెచ్చరించారు. అనవసర ఆరోపణలు చేస్తే ప్రజలు వారిని సహించరని పేర్కొన్నారు. తిరుపతి నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో అంతర్గాం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని బాణాసంచా కాల్చి, మిఠాయిలు పంచుకున్నారు.




# కాంగ్రెస్ నూతన అధ్యక్షులకు ఎన్నికల గండం

**ఉదయపూర్ డిక్లరేషన్ ఎక్కడ...**
**మల్లికార్జున్ కు మహా కష్టాలు..**
**నూతన అధ్యక్షుడికి ఎన్నికల సవాల్...**
**కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ లో**
**కలకలం రేపిన జిల్లా అధ్యక్ష పదవి...**
**సభ్యత్వం లేని వ్యక్తికి కాంగ్రెస్ అధ్యక్ష**
**పదవ...జిల్లా అధ్యక్షుడికి సీనియర్**
**జూనియర్ నాయకులు హకరిస్తారా...**
**ఐ కమాండ్ ఒకసారి లోచించాలని**
**కాంగ్రెస్ కార్యకర్తల ఆవేదన...**
**సర్పంచ్ ఎలక్షన్లలో గెలిపించే బాధ్యత**
**నూతన అధ్యక్షులతో సాధ్యమా....**

**ఉమ్మడి జిల్లా ప్రతినిధి నీళ్ల గిరి వార్త.**

కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ నూతన అధ్య క్షుడిగా ఎన్నికైనటువంటి మల్లికార్జున్ కాంగ్రెస్ పార్టీలో కనీసం సభ్యత్వం లేని వ్యక్తికి జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి పై కాంగ్రెస్ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పట్టుమని రెండు సంవత్సరాలు కూడా పూర్తి కాని పార్టీలోకి వచ్చిన వ్యక్తికి ఈ పదవి ఇవ్వడం ఎంతవరకు సమం జసం అని కార్యకర్తలు నిలదీస్తున్నారు.?? రెండు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి వ్యక్తులను పక్కన పెట్టి సభ్యత లేని వ్యక్తికి అధ్యక్ష పదవి ఇవ్వడం దీన్ని వెనక పెద్ద మొత్తంలో డబ్బులు చేతులు మారాయనే కార్యకర్తలు గుసగుస తూతూ మంత్రంగానే అప్లికేషన్ విధానం ఇంటర్వ్యూలు చేపట్టి చేతులు దులుపు కున్నా అబ్జర్వర్ అప్లికేషన్ పెట్టిన సుమారు 30 మంది అభ్యర్థుల్లో చివరి వ్యక్తి మల్లి కార్జున్ కు అధ్యక్ష పదవి ఇవ్వడం కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీనీ నాశనం చేయడానికి ఇదే మంచి ఉదాహరణ. పార్టీ సిద్ధాంతాలు తెలియని,సభ్యత్వం లేని బిఆర్ ఎస్ పార్టీ నుండి వచ్చిన వ్యక్తికి డీసీసీ ఇవ్వడం రెండు సంవత్సరాల క్రితం బిఆర్ఎస్ పార్టీలో ఉండి కాంట్రాక్ట్ లు చేసి డబ్బులు సంపాదించి కాంగ్రెస్ పార్టీలో సంవత్సరం కూడా కాలేదు మండల అధ్యక్షుడు అయ్యు నిజమైన కార్యకర్తలకు తగిన గుణపాఠం చెప్పిన హైమాండ్ కామారెడ్డి జిల్లా ఏర్పడిన నుండి ఇప్పటి వరకు సుమారు ఏడు సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీకి సేవలు అందించిన కామా రెడ్డి అసెంబ్లీ నేతలు కైలాస్ శ్రీనివాసు కు కేంద్రం నుంచి గ్రామం వరకు అందరితో సంబంధాలు ఉన్న నాయకుడు శ్రీని వాసులు స్థానిక సంస్థల ఎన్నికల వరకు కొనసాగిస్తే కాంగ్రెస్ పార్టీకి కొద్దిగా మేలు జరిగే అవకాశం ఉండేది. మరియు ముఖ్య ంగా కైలా శ్రీనివాసరావు కు న్యాయం చెయ్యకుండా ఏ పదవి ఇవ్వకుండా ఈ పదవీ నుండి తప్పించడం ఎంతవరకు సమంజసం అని తన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ అధ్య క్షులు పండ్లరాజు ఉమ్మడి జిల్లా మండల పరిషత్ అధ్యక్షులు చేసిన అనుభవం కూడా పక్కన పెట్టారు. ఎల్లారెడ్డి నియోజ కవర్గ కరడు కట్టిన కాంగ్రెస్ నాయకులు



నాయకులు ఉన్నారు అయినా ఐ కమాండ్ గుర్తించడం లేదు. పది సంవత్సరాలు కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేకున్నా ఎన్నో సమస్యలు ఎదుర్కొన్న మాకు కనీసం మర్యాద లేకుండా కాంగ్రెస్ పార్టీ పెద్దలు చేశారని కాంగ్రెస్ క్యాడర్ ఐ కమాండ్ పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# వందలాది కుటుంబాలకు ఫ్రీ ఇసుక అందించి అండగా నిలిచారు

## ఎన్ఆర్ఐ హరీష్ రెడ్డిపై ఆగ్రహం ట్రాక్టర్ అసోసియేషన్ హెచ్చరిక

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి: నవంబర్ 23 :**

ఎన్ఆర్ఐ వ్యాల హరీష్ రెడ్డి అక్రమ ఇసుక రవాణా చేస్తున్నారన్న విమర్శలపై ఆదివారం అంతర్గాం ట్రాక్టర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రికా సమావేశంలో నాయకులు తీవ్రంగా స్పందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ “హరీష్ రెడ్డి%8% నువ్వు ఎన్ఆర్ఐ కాబట్టి నీ వెనకాల పదిమంది తిరుగుతున్నారేమో గాని, ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే బిడ్డా తరిమి తరిమి కొడతాం జాగ్రత్తగా ఉండు ” అని హెచ్చరించారు.మేమందరం నమ్మి ఓటు వేసినప్పుడు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని, వందలాది కుటుంబాలకు ఫ్రీ ఇసుక అందించి అండగా నిలిచారు అని తెలిపారు.రామగుండం నియోజకవర్గ అభివృద్ధి ప్రదాత ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాలనలో గత 50 సంవత్సరాలుగా కనిపించని అభివృద్ధి ప్రతి గల్లీ, ప్రతి గడప ముందు స్పష్టంగా కనిపిస్తోందని పేర్కొన్నారు. “నీకు కన్ను నెత్తికి ఎక్కినవి అందుకే అభివృద్ధి కనబడట్లేదు హరీష్ రెడ్డి%8% పేద ప్రజల కళ్లతో ఒకసారి చూస్తే రామగుండం ప్రతి మూలలో అభివృద్ధి మెరిసిపోతుంది” అని విసురుగా చెప్పారు.రానున్న రోజుల్లో కూడా రామగుండం అభివృద్ధి కొనసాగాలంటే ప్రజల అండతో రాజ్ ఠాకూర్ మళ్లీ ఎమ్మెల్యే అవుతారని నమ్ముతున్నామని తెలిపి సమావేశాన్ని ముగించారు.



# బీసీ రిజర్వేషన్లను తగ్గించే జీవో నెంబర్ 46 ను వెంటనే రద్దు చేయాలి

**కే శి పెద్ది శ్రీధర్ రాజు రాష్ట్ర ప్రధాన**
**కార్యదర్శి బీసీ సంక్షేమ సంఘం**

**కరీంనగర్ ప్రతినిధి (సతీష్) నీలగిరి వార్త**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిన్న బీసీ రిజర్వేషన్లకు సంబంధించి జీవో నెంబర్ 46 ను విడుదల చేసింది దీనిని వెంటనే రద్దు చేయాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కే శి పెద్ది శ్రీధర్ రాజు జిల్లా బిసి సంక్షేమ సంఘం కన్వీనర్ మియాపురం రవీంద్ర చారి ఒక ప్రకట నలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి రాకముందు కామారెడ్డి డిక్లరేషన్ లో స్థానిక సంస్థ లలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటించి సంవత్సర కాలం నుండి ఊరించి తూతూ మంత్రంగా జీవోను జారీ చేసి దానిని కొందరు కోర్టులో కేసు వేయగా ప్రభుత్వం వాదనలు వినిపించే అవకాశం ఉండగా అలా చేయకుండా బీసీలను మోసం చేసి తిరిగి రిజర్వేషన్లను తగ్గించాలని నిన్న డెడికేషన్ కమిషన్ రిపోర్ట్ అని ఒక సాకు చెప్పి జీవోను విడుదల చేసింది డెడికేషన్ కమిషన్ రిపోర్టును క్యాబినెట్లో గాని అసెంబ్లీలో గాని చర్చించలేదు బీసీలను ప్రభుత్వం మోసం చేసింది బీసీ రిజర్వేషన్లను 42 శాతం సాధించి ఎన్నికలు జరుపుతామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి పిసిసి అధ్యక్షులు మంత్రులు అందరు కూడా పదేపదే తెలియజేశారు ఇప్పుడు ఈ జీవో నెంబర్ 46 ను విడుదల చేసి బీసీలకు ఉరితాడుగా మార్చారు వెంటనే ఈ యొక్క జీవోను రద్దు చేయాలని 42% రిజర్వేషన్లకు సంబంధించి కేసు ప్రస్తుతం హైకోర్టులో పెండింగ్లో ఉండగా ప్రభుత్వం ఇలా హడావుడిగా ఎందుకు రిజర్వేషన్లను తగ్గించింది ఎన్నికలకు వెళ్లాలని చూస్తుంది 60 శాతం ఉన్న బీసీలను అవమానించి వారిని మోసం చేసింది ఈ జీవోను రద్దు చేసే అంతవరకు బీసీ సంఘాలు కుల



సంఘాలు రాజకీయ పార్టీలలోని బీసీలం దరూ కూడా పార్టీలకతీతంగా ఉద్యమిం చాలని బీసీ సంఘాల పక్షాన కోరుతున్నాం

# వి ఎం డయాగ్నస్టిక్ సెంటర్ ప్రారంభోత్సవం

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని హాస్పిటల్ స్ట్రీట్ లో నూతనంగా ఏర్పాటుచేసిన వి ఎం డయాగ్నస్టిక్ సెంటర్ ను నేడు సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి తో కలిసి ప్రారంభించిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ కార్యక్రమంలో డయాగ్నస్టిక్ సెంటర్ నిర్వాహకులు డాక్టర్ సుంకే అన్వేష్ కుమార్, మాజీ అర్బన్ బ్యాంకు డైరెక్టర్ కర్ర రాజశేఖర్ , సుధ మాజీ డైరెక్టర్ నేతి రవివర్మ , బిఆర్ఎస్ నాయకులు పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మిడిదొడ్డి నవీన్, డయాగ్నోస్టిక్ సెంటర్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగర్ ప్రజలు

**శ్రీ విద్యారణ్య భారతి స్వామి**
**కరకమలములతో ఘనంగా**
**యంత్ర , ప్రాణ ప్రతిష్ట వేడుక..**
**ప్రతిష్ట మహోత్సవానికి అశేష**
**సంఖ్యలో తరలివచ్చిన భక్తులు...**
**కిక్కిరిసిన దేవాలయం...**

**కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త**

తిమ్మాపూర్ మండలంలోని మహాత్మా నగర్ గ్రామంలో ఆదివారం రోజున శ్రీ అయ్య ప్ప స్వామి దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. శ్రీ అయ్యప్ప నామస్మరణతో మహాత్మా నగ ర్ గ్రామము మార్మోగింది. శ్రీ అయ్యప్ప దేవాలయ ప్రతిష్ట మహోత్సవ వేడుకల్లో భాగంగా గత రెండు రోజుల నుండి వేద మూర్తి బ్రహ్మశ్రీ జక్కి కృష్ణావధాని ,గురుస్వామి కావేటి పరమేశ్వర స్వామి ల మార్గనిర్దేశం, పర్యవేక్షణలో వేద పండితుల మంత్రోచ్ఛారణలతో, హోమ యజ్ఞాది పూజా కార్యక్రమాలను శాస్త్రోక్తకంగా నిర్వహించారు. దేవాలయ స్థాపనలో భాగంగా శ్రీ శ్రీ హరి హర పుత్ర ధర్మ శాస్త్రా (అయ్యప్పస్వామి), గణపతి, సుబ్ర హ్మణ్య, నాగేంద్ర, పార్వతీదేవి, నవగ్రహ దేవత విగ్రహాల ప్రతిష్ట లతోపాటు శిఖ రధ్వజ , మహాకుంభాభిషేక మహోత్సవ కార్య క్రమాలు ఆదివారం రోజున కన్నుల పండుగగా , అంగరంగ వైభవంగా నిర్వ హించారు. ఆదివారం రోజున ఉదయం ఎనిమిదిన్నర గంటల నుండి స్వస్తి వాచ నము, పాపితా దేవతా పూజలు, ప్రసాద వ్యాసము, బ్రహ్మ శిల సంస్కారము, రత్న న్యాస, దాతు న్యాస, బీజ న్యాసములు, మకర లగ్న శుభాంశమునందు సమయం ఉదయం 10.20 నిమిషాలకు శ్రీ శ్రీ జగద్గురు శంకరాచార్య హంపి విరూపాక్ష విద్యారణ్య పీఠాధిపతులు శ్రీ శ్రీ విద్యారణ్య భారతి స్వామి సువర్ణ కరకమలములతో యంత్ర ప్రతిష్ట, ప్రాణ ప్రతిష్ట, కళాన్యాస ములు , శాంతి పౌష్టిక, యంత్ర వాహన ములు, జయాది హోమము, బలి



ప్రధానము, పూర్ణాహుతి, మహా కుంభా భిషేకం, అలంకరణ, హారతి, మంత్రపు ష్పములను చేపట్టారు . సాయంత్రం 6 గంటలకు మహా పడిపూజ కార్యక్రమాన్ని నిర్వహించారు.ప్రతిష్టాపన మహోత్సవ వేడుకల్లో పాల్గొనడానికి కరీంనగర్ జిల్లా నలుమూలల నుండి అశేష సంఖ్యలో తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాముల తో దేవాలయ ప్రాంగణంకిటకిటలాడింది. ..వేలాదిగా తరలివచ్చిన భక్తులు, అయ్యప్ప స్వాములు దేవాలయంలో కొలువుదీరిన శ్రీ అయ్యప్ప స్వామిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీ విద్యారణ్య భారతి స్వామి భక్తులకు తీర్థ, ప్రసాదాలు , ఆశీ స్సులు అందించారు. ప్రతిష్టాపన మహో త్సవ వేడుకలకు హాజరైన భక్తుల కోసం అలుగునూర్ ఉన్నతి ఫంక్షన్ హాల్ యాజ మాన్యం మూడు రోజులుగా దేవాల యంలో అన్న ప్రసాద వితరణ చేశారు.

# అనారోగ్యంతో బాధపడుతున్న కార్యకర్తకు హరీష్ రెడ్డి అండ

**నిలగిరి వార్త, పెద్దపల్లి జిల్లా ప్రతినిధి : నవంబర్ 23 :**

రామగుండం నియోజకవర్గంలోని కార్పొరేషన్ పరిధిలోని కెసిఆర్ కాలనీలో నివాసముంటున్న గారెపల్లి సంతోష్ గత కొంతకాలంగా పక్షవాతం వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నారు. చికిత్స కోసం ఆర్థికంగా ఎంతో ఇబ్బందులు పడుతున్న విషయం తెలిసిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు వ్యల్ల హరీష్ రెడ్డి ఆదివారం సంతోష్ కుటుంబాన్ని పరామర్శించి, వైద్య ఖర్చుల నిమిత్తం భరోసాగా పదివేల రూపాయల ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా హరీష్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్తకు అండగా, భరోసాగా నిలవడం తన బాధ్యతగా భావిస్తానని తెలిపారు. ఎలాంటి ఆపద వచ్చినా విహెచ్ఆర్ ఫౌండేషన్ ద్వారా సహాయహస్తం అందిస్తామని చెప్పారు. పార్టీ కార్యకర్తలకు అన్నివేళలా అందుబాటులో ఉంటూ సేవలు కొనసాగిస్తానని, రాబోయే ఎన్నికల్లో ఏకతాటిపై నిలబడి కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అనుముల కళావతి, పర్శ స్వాతి, అల్లి గణేష్, బూరుగు వంశీ కృష్ణ, కొండా సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# వివాహ మహోత్సవానికి హాజరైన మాజీ జడ్పిటిసిల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలంలోని బంజారా వెంకటేశ్వర ఫంక్షన్ హాల్‌లో ఆదివారం జరిగిన వివాహ మహోత్సవం ఎంతో ఆనందంగా జరిగింది. అకీడి వెంకటలక్ష్మి, తిరుపతి రెడ్డి ల ఏకైక పుత్రిక హారికభూపాల్ రెడ్డి వివాహ వేడుకకు తెలంగాణ రాష్ట్ర మాజీ జడ్పిటీసీల ఫోరం రాష్ట్ర కార్యదర్శి మనోహర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వధూవరులకు అక్షింతలు వేసి ఆశీర్వదించిన మనోహర్ రెడ్డి, వారి దాంపత్య జీవితం నూరేళ్లు ఆనంద సుఖాలతో నిండిపోవాలని ఆకాంక్షించారు.కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# కోర్టు సమస్యలపై ప్రభుత్వ విప్ కు న్యాయవాదుల వినతి

పరిష్కరిస్తానని హామీ ఇచ్చిన ఆది శ్రీనివాస్ -కృతజ్ఞతలు తెలిపిన న్యాయవాదులు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ కోర్టు పరిధిలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ కు బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం ఆధ్వర్యంలో న్యాయవాదులు ఆదివారం వినతి పత్రాన్ని సమర్పించారు. ఈ సందర్భంగా బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం మాట్లాడుతూ వేములవాడ కోర్టు బిల్డింగ్ పైన అడిషనల్ కోర్టు, గెస్ట్ హౌస్ నిర్మాణానికి ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించుట, కోనరావుపేట మండలాన్ని వేములవాడ కోర్టు పరిధిలో కలపడం కొరకు తదితర సమస్యలపై ప్రభుత్వ విప్ కు వినతి పత్ర సమర్పించడం జరిగిందని, సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తానని హామీ ఇచ్చినట్లు సదానందం తెలిపారు. సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానన్న ఆది శ్రీనివాస్ కు న్యాయవాదులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గడ్డం సత్యనారాయణరెడ్డి, న్యాయవాదులు పొత్తూరు అనిల్ కుమార్, పిట్టల మనోహర్, పెంట రాజు, రాజశేఖర్ రెడ్డి, నాగుల సంపత్ కుమార్, పంపరి శంకరయ్య, పిల్లి మధు, కనికరపు శ్రీనివాస్, గుజ్జె మనోహర్, తిరుపతి కనపర్తి రాజశేఖర్, గుడిపల్లి మహేష్ పాల్గొన్నారు.



# అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యం

రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

ఇస్లాం నగర్ లో పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలో చేరిన పలువురు

కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన ప్రభుత్వ విప్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



అన్ని వర్గాల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ తెలిపారు..ఆదివారం వేములవాడ పట్టణం లోని ఇస్లాం నగర్ కు చెందిన సుమారు 200 మంది కాంగ్రెస్ పార్టీలో చేరగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు ఇచట కాంగ్రెస్ పార్టీ నేతలు మహిళాలు తదితరులు పాల్గొన్నారు

# పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న రాష్ట్ర ప్రభుత్వ విప్

నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ నియోజకవర్గ పరిధిలో జరిగిన వివాహ వేడుకల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ స్థానిక నాయకులతో కలిసి పాల్గొని నూతన వధూ వరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఆశిరెడ్డిపల్లి వట్టిమల్ల ఎదురుగట్ల నాంపల్లి గ్రామలలో కు సంబంధించిన వారి నీ కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకులు ఇచట వేములవాడ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కనికరపు రాకేష్ వేములవాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు చంద్రగిరి శ్రీనివాస్ ఎదురుగట్ల మాజీ సర్పంచ్ సోయినేని కరుణాకర్ కాంగ్రెస్ నేతలు తదితరులు వివాహ వేడుకల్లో పాల్గొన్నారు.

# బెల్ట్ టెస్ట్ విభాగంలో కుంగ్ ఫు విద్యార్థుల ప్రతిభ

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి



అంకరి రాంచందర్ మార్షల్ ఆర్ట్స్ అకాడమీలో మాస్టర్ గగ్గురి దివ్య స్కైలాబ్ ఆధ్వర్యంలో గంగపుత్ర సంగం నందు నిర్వహించిన ప్రోగ్రాం లో 70 మంది విద్యార్థులు పాల్గొని బెల్టులను పొందారు వీరిని వార్డు కౌన్సిలర్లు బింగి మహేష్ అన్నారం ఉమా రాణి శ్రీనివాస్ సలీమ్ గుగులోత్ ప్రకాష్ డాక్టర్ సంతోష్ మరియు వాగ్దేవి హై స్కూల్ ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ పర్శరాములు శ్రీనివాస చారి రామకృష్ణ ప్రత్యేక అభినందనలు తెలిపారు కుంగ్ ఫు నేర్చుకోవడం వలన పిల్లలకు కలిగే విషయాలను అందరు చక్కగా వివరించారు పిల్లల తల్లిదండ్రులకు అందరూ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

# గంజాయి విక్రయిస్తున్న వ్యక్తుల అరెస్ట్

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లాలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు మందమర్రి పోలీస్. ఈ సందర్భంగా మందమర్రి సిఐ శశిధర్ రెడ్డి మాట్లాడుతు రామక్రిష్ణపూర్ పట్టణ ఏరియా ఆసుపత్రి సమీపంలో ఆదివారం ఉదయం పెట్రోలింగ్ నిర్వహిస్తున్న ఎస్సై రాజశేఖర్ అనుమానాస్పదంగా ఇద్దరు వ్యక్తులను గుర్తించినట్లు తెలిపారు. పృథ్వి తేజ, గౌస్ అనే వ్యక్తులు చంద్రపూర్ జిల్లా నుండి గంజాయి తెచ్చి మంచిర్యాల జిల్లాలో విక్రయిస్తునట్లు తెలిపారు. 150 గ్రాముల గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



# 'ఇందిరా మహిళా శక్తి' ఉత్సవం రూరల్‌లో 14 గ్రామాలలో మార్కెట్ చైర్మన్ రొండి రాజు సుడిగాలి పంపిణీ

చీరల పంపిణీ కేవలం బహుమతి కాదు, మహిళలకు ప్రభుత్వ గౌరవం: రొండి రాజుఆదివారం పండుగ వాతావరణం రూరల్‌లో రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు చీరలు అందజేత

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం వేములవాడ రూరల్ మండలంలో అపూర్వమైన పండుగ వాతావరణాన్ని తీసుకువచ్చింది. స్థానిక శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, వేములవాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మండలంలో ఆదివారం దాదాపు 14 గ్రామాలలో సుడిగాలి పర్యటనలు చేస్తూ మహిళలకు చీరల పంపిణీ చేశారు. ఈ పంపిణీ కార్యక్రమంలో రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు ఆయన వెంట ఉండి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా పాలనలో మహిళల సంక్షేమానికి, ఆత్మగౌరవానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని స్పష్టం చేశారు. దివంగత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ప్రారంభించిన ఈ కార్యక్రమం కేవలం చీర పంపిణీ కాదని, ఇది మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న గౌరవంగా, వారి ఆత్మగౌరవాన్ని పెంచే ప్రయత్నంగా చూడాలని ఆయన కోరారు. ఇందిరా గాంధీ ఆశయాలకు అనుగుణంగా 'కూడు, గూడు, గుడ్డ' సిద్ధాంతంలో భాగంగానే ఈ సంక్షేమ కార్యక్రమాన్ని రాష్ట్రవ్యాప్తంగా విజయవంతంగా అమలు చేస్తున్నామన్నారు. "చీర అనేది ఆడబిడ్డల జీవితంలో ఒక భాగం. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా, లేకపోయినా, ప్రభుత్వం ఒక బహుమతి రూపంలో చీరను అందించడం ద్వారా వారిని ఆదరిస్తున్నామనే సందేశాన్ని ఇవ్వాలన్నదే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం" అని రొండి రాజు వివరించారు. ఉదయం ప్రారంభమైన ఈ చీరల పంపిణీ కార్యక్రమం సాయంత్రం వరకు నిరాటంకంగా కొనసాగింది. మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, మండల అధ్యక్షుడు వకుళాభరణం శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి మండలంలోని వట్టెంల, ఫాజుల్ నగర్, నమిలిగుండు పల్లి, చెక్కపల్లి, ఎదురు గట్ల, అచ్చన్న పల్లి, బాలరాజు పల్లి, మర్రిపల్లి, నాగయ్య పల్లి, జయవరం, మల్లారం, హన్మాజీపేట, లింగంపల్లి, బొల్లారం గ్రామాలలో పర్యటించి, రేషన్ కార్డు ఉన్న ప్రతి మహిళకు చీరలను స్వయంగా అందించారు. ఈ సందర్భంగా మహిళలు ప్రభుత్వ నిర్ణయం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.



ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ నాయకత్వంలో వేముల వాడ నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నిరంతరాయంగా కొనసాగుతున్నాయని, భవిష్యత్తులో కూడా ఆడబిడ్డల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని నాయకులు ఈ సందర్భంగా తెలియజేశారు.

# అర్హులందికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం

వట్టెముల గ్రామంలో ఇందిరమ్మ చీరలు పంపిణీ చేసిన విప్

వేములవాడ ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ రూరల్ మండలం వట్టెముల గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు గృహ ప్రవేశ కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.. అనంతరం లబ్ధిదారులకు నూతన వస్త్రాలు అందజేశారు.పేదలకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని గుర్తు చేశారు. 200 యూనిట్లకు ఉచిత విద్యుత్, ఆర్టీసీ బస్సుల్లో మహిళకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్య శ్రీ 10 లక్షలకు పెంపు, నూతన రేషన్ కార్డులు మంజూరు చేస్తున్నామని తెలిపారు.ఉచిత బస్సు సౌకర్యం ద్వారా సుమారు ఇప్పటి వరకు 200 కోట్లు ఉచిత ప్రయాణలు పూర్తి చేసుకున్నట్లు తెలిపారు..ఇళ్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు.. ఇప్పటికే రెండవ విడతలో వేములవాడ నియోజకవర్గనికి 3500 ఇళ్లు మంజూరు చేసానని వాటి నిర్మాణలు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.. ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మహిళలకు ఇందిరమ్మ మహిళా శక్తి పేరిట చీరలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.. రేషన్ కార్డు ఉన్న ప్రతి ఒక్కరికి చీరలు ఇస్తామని స్పష్టం చేశారు. జిల్లాలో 1 లక్ష 45 వేల మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని వెల్లడించారు. మహిళా సంఘాలలో లేని వారికి కూడా పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు,వైస్ చైర్మన్ కనికరపు రాకేష్,రూరల్ మండల అధ్యక్షులు వకులభరణం శ్రీనివాస్,మాజీ ఎంపీపీ రంగు వెంకటేష్ మార్కెట్ కమిటీ సభ్యులు పాలకుర్తి పర్శరములు, దైత కుమార్, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రోమాల ప్రవీణ్, గ్రామ శాఖ అధ్యక్షులు శంకర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు..



# ప్లాంట్ ప్రారంభించిన డైరెక్టర్లు

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి కే.కే ఉపరితల గనిలో పి.ఓ.బి ప్లాంటును సింగరేణి డైరెక్టర్లు కే. వెంకటేశ్వర్లు, ఎం. తిరుమల రావు, జిఎం దేవేందర్, మందమర్రి ఏరియా జిఎం రాధాకృష్ణలు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్లు మాట్లాడుతు కే.కే ఉపరితల గనిలో పి.ఓ.బి ప్లాంటు ద్వారా ఉత్పత్తి ప్రారంభమైంది అని అన్నారు. పి.ఓ.బి ప్లాంట్ వలన భవిష్యత్తులో కాసిపేట ఒకటి, రెండు గనులకు అంతరాయం కలగకుండా ఉంటుందని అన్నారు. ఈ పి.ఓ.బి ప్లాంట్ నిర్దేశించిన లక్ష్యం కంటే ఎక్కువగా ఉత్పత్తి చేసి ఆదర్శంగా నిలుస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి రీజియన్ జిఎం రక్షణ విభాగం రఘు కుమార్, ఎస్.ఓ టు జి.ఎం జి.లలితేంద్ర ప్రసాద్, ఏ.ఐ.టి.యు.సి నాయకులు దాగం మల్లేష్, సీ ఎం.ఓ.ఏ.ఐ అధ్యక్షుడు రమేష్, కే.కే ఓ.సి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, పర్సనల్ మేనేజర్ ఎస్.శ్యాంసుందర్ పాల్గొన్నారు.




# ఘనంగా ముగిసిన సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు

కరీంనగర్ ప్రతినిధి నీలగిరి వార్త

కరీంనగర్ భగత్ నగర్ లోని విశ్వనాథ్ చెస్ అకాడమీ ఆధ్వర్యంలో సబ్ జూనియర్స్ చెస్ ఛాంపియన్షిప్ పోటీలు ఘనంగా ముగిశాయి అని జిల్లా చదరంగ సమాఖ్య బాధ్యులు అంత గిరి రాజేంద్రప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ టోర్నమెంట్ కి ముఖ్యఅతిథిగా కరీంనగర్ జిల్లా చదరంగ సమాఖ్య వ్యవస్థాపకులు కేవీ ఆనంద్ , రాచకొండ సత్యనారాయణ, మంచిర్యాల్ చెస్ అసోసియేషన్ లీగల్ అడ్వైజర్ ఆకుల రవీందర్, భరోసా స్వచ్ఛంద సంస్థ నాగరాజు, శ్రీ చైతన్య ఫార్మసీ సంస్థల ప్రిన్సిపల్ రామ్ నరసింహారెడ్డి , కనకయ్య హాజరై గెలుపొందిన క్రీడా చిన్నారులకు ట్రోఫీలుఅందజేశారు .కార్యక్రమంలో భాగంగా కె.వి ఆనంద్ ని శాలువాతో సత్కరించారు .అనంతరం మాట్లాడుతూ చెస్ క్రీడా మేధో సంబంధమైన క్రీడా అని తెలిపారు.కరీంనగర్ జిల్లాలో చెస్ క్రీడలో క్రీడా చిన్నారులు ముందుండాలని ఆకాంక్షించారు. పోటీలను నిర్వహించిన నిర్వాహకుల్ని అభినందించారు. టోర్నమెంట్ నిర్వాహకులు మాట్లాడుతూ ఈ పోటీలకు వివిధ జిల్లాల నుండి మొత్తంగా సుమారు 50 మంది క్రీడా చిన్నారులు పాల్గొన్నారు అని తెలిపారు. స్విస్ లీగ్ పద్ధతిలో ఈ పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. అండర్ 15, 13, 11,9,7 కేటగిరీల కు పోటీలు నిర్వహించారు .ఈ టోర్నమెంట్ కి చీఫ్ ఆర్బిటర్గా కొప్పర్తి శివయ్య వ్యవహరించారు.



# సిఎండికి కృతజ్ఞతలు తెలిపిన జిఎం రాధాకృష్ణ

నీలగిరి వార్త ఆదిలాబాద్ ప్రతినిధి :

మంచిర్యాల జిల్లా మందమర్రి ఏరియాలో జరుగుతున్న సోక్లస్ట్ క్రీడలను డైరెక్టర్ ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్స్ వెంకటేశ్వర్లు, డైరెక్టర్ ఈ అండ్ ఎం ఎం.తిరుమల రావు, జి.ఎం ప్రాజెక్ట్ అండ్ ప్లానింగ్ దేవేందర్, జిఎం రాధాకృష్ణ పరిశీలించారు. డైరెక్టర్ వెంకటేశ్వర్లు మూడోవ రోజు క్రీడలను ప్రారంభించారు. ఈ సందర్భంగా డైరెక్టర్ వెంకటేశ్వర్లు మాట్లాడుతు సంస్థ చైర్మన్ అండ్ ఎండీ ఎన్.బలరాం చొరవతో ఈ సంవత్సరం సోక్లస్ట్ క్రీడలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఏరియాలో మూడు రోజుల పాటు జరుగుతున్న క్రీడలకు సింగరేణి వ్యాప్తంగా అన్ని ఏరియాల నుండి అధికారులు కుటుంబ సభ్యులతో కలిసి క్రీడలో పాల్గొంటున్నారని అన్నారు. సోక్లస్ట్ సింగరేణి ఆఫీసర్స్ క్లబ్స్ షటిల్, టేబుల్ టెన్నిస్, టెన్నికాయిట్ ఆటలకు అనుమతి ఇచ్చిన సంస్థ చైర్మన్ ఎన్ బలరామ్, డైరెక్టర్లకు ఏరియా జిఎం రాధాకృష్ణ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా రీజినల్ రక్షణ అధికారి కే.రఘు కుమార్, భూపాలపల్లి జనరల్ మేనేజర్ రాజేశ్వర్ రెడ్డి, ఎస్.ఓ.టు జి.ఎం లలితేంద్రప్రసాద్, కే.కే గ్రూప్ ఏజెంట్ రాంబాబు, శాంతిఖని గ్రూప్ ఏజెంట్ అబ్దుల్ ఖాదీర్ తదితరులు పాల్గొన్నారు.



# వెల్లుట్లలో మహిళల సంబురం: కోటి చీరల మహోత్సవం..!

కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్

నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి:ది

ఎల్లారెడ్డి మండలం వెల్లుట్ల గ్రామంలో ఆదివారం నిజమైన పండుగ వాతావరణం నెలకొంది. కాంగ్రెస్ ప్రభుత్వ మహత్తర సంకల్పం అయిన కోటి మంది మహిళలకు కోటి చీరల పంపిణీ కార్యక్రమంలో భాగంగా, మహిళా సంఘాలకు ఇందిరా శక్తి చీరలను ఘనంగా అందజేశారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమాన్ని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ కుమార్ మాట్లాడుతూ మహిళల సంక్షేమమే మా ప్రభుత్వానికి ప్రాముఖ్యత. ప్రతి మహిళకు ఇంటికి వెళ్లి నాణ్యమైన చీరలను అందించడం మా ప్రభుత్వ సంకల్పం. పేద మహిళల గౌరవం, అవసరాలను దృష్టిలో పెట్టుకుని ఈ చీరల పంపిణీ ప్రారంభించాం అని తెలిపారు. అలాగే ఆయన గత ప్రభుత్వాన్ని ఎత్తిచూపుతూ గత ప్రభుత్వం పేదలు, మహిళల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించింది. అయితే సీఎం రేవంత్ రెడ్డి మహిళల కోసం మహాలక్ష్మి పథకం ద్వారా ఉచిత ఆర్టీసీ ప్రయాణ సౌకర్యం వంటి ఎన్నో ప్రజాహిత కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను దశలవారీగా నెరవేర్చే బాధ్యతాయుత ప్రభుత్వం ఇది అని పేర్కొన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని మహిళలను, ప్రజలను పిలుపునిచ్చారు. కార్యక్రమంలో



కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ తో పాటు బీసీ సెల్ మండల అధ్యక్షుడు కమ్మరి భాస్కర్, గ్రామ కమిటీ అధ్యక్షుడు యామ సాయిలు, ఉపాధ్యక్షుడు ఎండపల్లి రవి, గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు భాగ్యతో పాటు అనేక మంది మహిళా సంఘం సభ్యులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మహిళల శక్తికే ప్రాధాన్యత ..కాంగ్రెస్ ప్రభుత్వ సంకల్పమే దానికి ఆదర్శం అని కాంగ్రెస్ పార్టీ నాయకులు వెల్లుట్ల సంతోష్ కుమార్ అన్నారు.

# కైలాస్ శ్రీనివాస్ అన్న అద్భుతమైన రాజకీయ ప్రస్థానం

రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రావాలని వైశ్య ప్రతినిధులు రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

**నీలగిరివార్త కామారెడ్డి జిల్లా ప్రతినిధి సుందర్:**

కైలాస్ శ్రీనివాస్ గుప్తా కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదు, ఆయన ప్రజల హృదయాలలో చెరగని ముద్ర వేసిన గొప్ప నాయకుడు. 10-01-1967 న జన్మించిన కైలా శ్రీనివాస్ గుప్తా, ఉన్నత విద్యావంతుడు, బీకాం పూర్తి చేశారు. ఆయన తండ్రి శ్రీ కైలాస్ భాస్కర్ గుప్తా నుంచి ఉత్తమ విలువలను, ప్రజా సేవపై అంకితభావాన్ని వారసత్వంగా పొందారు .అన్న మన వైశ్యులు కావడం . వైశ్య సామాజిక వర్గం నుంచి రాజకీయాల్లోకి వచ్చి తనదైన శైలిలో సేవలందించారు.

**యువ నాయకుడిగా ఉజ్వల ఆరంభం:ది**

శ్రీ కైలాస్ శ్రీనివాస్ అన్న రాజకీయ ప్రస్థానం కాలేజీ రోజుల్లోనే మొదలైంది, ఇది ఆయనకున్న అపారమైన నాయకత్వ లక్షణాలకు నిదర్శనం. 1985-86 సంవత్సరాలలో జి వి ఎస్ జూనియర్ కాలేజీలో విద్యార్థి నాయకుడిగా ఆయన పాత్ర, భవిష్యత్తులో ఆయన సాధించబోయే విజయాలకు నాంది పలికింది. ఆ తర్వాత ఎన్ ఎస్ యు ఐ లో చురుకుగా పనిచేసి, యువత సమస్యలపై పోరాడే శక్తిగా ఎదిగారు.

**కమారెడ్డి పురపాలకంలో చెరగని ముద్ర:**

ఆయన రాజకీయ అనుభవం కేవలం విద్యార్థి నాయకత్వానికే పరిమితం కాలేదు. క్షేత్ర స్థాయిలో ప్రజల సమస్యలను పరిష్కరించడానికి ఆయన స్థానిక రాజకీయాల్లోకి వచ్చారు. 1988 - 95 మధ్య కమారెడ్డిలో టౌన్ యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా యువతను ఏకతాటిపై నడిపించారు. 1995 - 2000 మధ్య కమారెడ్డి మున్సిపల్ వైస్ చైర్మన్‌గా పట్టణాభివృద్ధికి విశేష కృషి చేసి, స్థానిక పరిపాలనలో తన సామర్థ్యాన్ని నిరూపించుకున్నారు.ఆ తర్వాత 2005 - 2010 వరకు కమారెడ్డి మున్సిపల్ ఛైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టి, కామారెడ్డి పట్టణ రూపురేఖలను మార్చడంలో కీలక పాత్ర పోషించారు. ఇది ఆయన పాలనా దక్షతకు, ప్రజల ఆదరణకు ప్రత్యక్ష నిదర్శనం. 2011 - 2014 మధ్య తిరిగి టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా పార్టీని బలోపేతం చేయడంలో అలుపెరగని కృషి చేశారు. సామాజిక సేవ, ఆధ్యాత్మిక అనుబంధంఆయన రాజకీయాలకు అతీతంగా సామాజిక, ఆధ్యాత్మిక రంగాలలోనూ చురుకుగా పనిచేస్తారు. ఆయన నిజామాబాద్ డిస్ట్రిక్ట్ ఆర్య వైశ్య సంఘం ఎక్స్-ప్రెసిడెంట్‌గా, తన సామాజిక వర్గ అభివృద్ధికి పాటుపడ్డారు. అంతేకాక, అయ్యప్ప సేవ సమితి కన్యక పరమేశ్వరి దేవాలయ సలహాదారుగా మరియు కో-ఆర్డినేషన్ కమిటీ మెంబర్‌గా ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాలుపంచుకుంటూ, ధార్మిక చింతనను పెంచారు. శీనన్న నిస్వార్థ సేవకు, నిరంతర కృషికి నిలువెత్తు నిదర్శనం. ఆయన కేవలం పార్టీలోనే కాక, సామాజిక సంస్థల్లోనూ కీలక బాధ్యతలు నిర్వహించారు. ఉన్నత స్థాయి గుర్తింపుకైలాస్ శీనన్న సుదీర్ఘ, నిస్వార్థ సేవను గుర్తించిన పార్టీ నాయకత్వం, ఆయనకు అత్యున్నత గౌరవాన్ని ఇచ్చింది. ఉత్తమ్ కుమార్ రెడ్డి మరియు రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఆయన డిసిసి ప్రెసిడెంట్‌గా నియమితులయ్యారు. ఈ నియామకం ఆయన నాయకత్వ లక్షణాలను, పార్టీ పట్ల ఆయనకున్న అంకిత భావాన్ని, మరియు ప్రజల మధ్య ఆయనకున్న బలాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కైలాస్ శ్రీనివాస్ ప్రజా సేవలో అంకిత భావం కలిగిన, పాలనా దక్షత ఉన్న,



మరియు ప్రజల ఆదరణ పొందిన ఒక గొప్ప నాయకుడు. ఆయన సేవలను గుర్తించి, తగిన ఉన్నత అవకాశాలు కల్పించడం ద్వారా రాష్ట్రం మరింత ప్రయోజనం పొందుతుంది. ఇలాంటి గొప్ప నాయకునికి రాష్ట్రస్థాయిలో ఒక కార్పొరేషన్ కి చైర్మన్ పదవి ఇచ్చి తగువిధంగా గౌరవిస్తే మా వైశ్య జాతిని గౌరవించినట్టు ఉంటుంది. అంతేకాకుండా ఆ పదవికి వన్నె తీస్తాడు మూడు తరాల రాజకీయ అనుభవం ఉన్న నాయకునికి రాష్ట్రస్థాయి పదవి ఇవ్వడం ఎంతో ఆవశ్యం అని. కాంగ్రెస్ అధినాయకత్వం ఈ అంశాన్ని పరిశీలిస్తే బాగుంటుంది వైశ్య సామాజిక వర్గానికి చెందిన పలువురు విజ్ఞప్తి చేస్తున్నారు.

# కామారెడ్డి జిల్లా కొత్తగా నియమితులైన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు

మల్లికార్జున్ పటేల్ ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ ని మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి.**



కామారెడ్డి జిల్లా డిసిసి నూతన ప్రెసిడెంట్ మల్లికార్జున్ పటేల్ ఎల్లారెడ్డి శాసనసభ్యులు మదన్మోహన్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ ఆయనకు అభినందనలు తెలియజేస్తూ శుభాకాంక్షలు తెలిపారు. పార్టీని బూత్ స్థాయి నుంచి బలపర్చేందుకు కృషి చేయాలని, ప్రజలతో మమేకమై పార్టీ బలోపేతం కోసం కఠినంగా శ్రమించాలని సూచించారు. అదే విధంగా 2029లో రాహుల్ గాంధీ గారిని దేశ ప్రధానమంత్రిగా చూడాలంటే ప్రతీ కార్యకర్తను చైతన్యవంతం చేస్తూ, సమిష్టిగా కష్టపడి పనిచేయాలని మల్లికార్జున్ పటేల్ గారిని ఎమ్మెల్యే మదన్ మోహన్ కోరారు. జిల్లా కాంగ్రెస్ కమిటీకి కొత్త ఉత్సాహం, నూతన దిశ అందించాలని తన సంపూర్ణ సహకారం ఉంటుందని ఎమ్మెల్యే గారు తెలిపారు.

# బ్రాహ్మణపల్లిలో ఇందిరమ్మ చీరల పంపిణీ

**నీలగిరి వార్త ఎల్లారెడ్డి ప్రతినిధి**

మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని బ్రాహ్మణపల్లి మాజీ సర్పంచ్ లక్ష్మీబాలయ్య, గ్రామ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజయ్య అన్నారు. స్థానిక ఎమ్మెల్యే మదన్మోహన్ ఆదేశాల మేరకు ఆదివారం ఎల్లారెడ్డి మండలం బ్రాహ్మణపల్లి గ్రామంలో ఇందిరమ్మ చీరలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ గత ప్రభుత్వం మహిళల సంక్షేమాన్ని పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. సీఎం రేవంత్ రెడ్డి అన్ని వర్గాల సంక్షేమానికి ఎన్నో పథకాలను అమలు చేస్తున్నారని గుర్తు చేశారు. వాటిని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మహిళలందరికీ నాణ్యమైన చీరలను అందజేయడం జరుగుతుందన్నారు. మహాలక్ష్మి పథకం పేరుతో ఉచిత ఆర్టీసీ ప్రయాణం మహిళలకు ప్రభుత్వం కల్పించిందని తెలిపారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం దశలవారీగా అమలు చేస్తుందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థులకు మద్దతుగా నిలవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మహిళా సంఘం సభ్యులు, మాజీ సర్పంచ్ లక్ష్మిబాలయ్య, కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు అంజయ్య, పార్టీ నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.




# పారా మిలటరీ మాజీ సైనికుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం ఎమ్మెల్యే ముప్పిడి

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : దేశ భద్రత ప్రజల కోసం ఎండ కొండ వాన అనుకోకుండా కుటుంబ సభ్యులకు దూరంగా ఉండి పనిచేసిన మాజీ పారా మిలటరీ సైనికుల కొరకు కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు అన్నారు కొవ్వూరు లో గలపారా మిలిటరీ మాజీ సైనికుల సంక్షేమ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కార్యాలయం వద్ద ఆదివారం సంఘానికి సంబంధించిన వార్షిక సమావేశం పిల్లి ప్రభాకర్ రావు అధ్యక్షతన సమావేశం జరిగింది ఇందులో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు మున్సిపల్ చైర్ పర్సన్ భావన రత్నకుమారి హాజరయ్యారు ఈ సమావేశంలో కృష్ణ ఎన్టీఆర్, ఏలూరు, మరియు విశాఖ అనకాపల్లి అధ్యక్షులు కార్యదర్శులు కూడా పాల్గొన్నారు ఈ సందర్భంగా అసోసియేషన్ ప్రెసిడెంట్ మాట్లాడుతూ పారా మిలిటరీ కి సంబంధించి ప్రభుత్వం వద్ద అనేక సమస్యలు పెండింగ్ లో ఉన్నాయి ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ఓయం నెంబర్. 27011/100/2012-




ఆర్ డబ్ల్యు 23-11-2012 ఇంతవరకు అమలు కాలేదు దాని ద్వారా కేంద్ర సాయుధ పోలీసు బలగాలు అనగా బిఎస్ఎఫ్ సిఆర్పిఎఫ్ ఐటీబీపీ సిఐఎస్ఎఫ్ ఎస్ఎస్ బి వారికి కూడా ఏ విధంగా ఆర్మీ నేవీ ఎయిర్ ఫోర్స్ కు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారో వీరికి కూడా వర్తింప చేయమని తెలిపిన కేంద్ర ప్రభుత్వ హోం మినిస్ట్రీ ఆఫీస్ మెమొరండం మీద ఇంత వరకు ప్రభుత్వం ఏ విధంగాను స్పందించలేదు అమలు చేయలేదు. వీరి డ్యూటీ ల యొక్క కఠిన పరిస్థితులను పరిగణలోని తీసుకుని, దేశం కొరకు వారు అందిస్తున్న సేవలను, ప్రాణ త్యాగాలను గుర్తించి పారా మిలిటరీకి సంక్షేమ కార్పొరేషన్ ఏర్పాటు చేయటం, జిల్లా పారా మిలటరీ సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయటం, ఇంటి పన్ను మినహాయింపు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగాలలో కొంత శాతం రిజర్వేషన్ కల్పించడం వారి పిల్లలకు ఎంబిబిఎస్ సీట్ల లో క్యాప్ లో రిజర్వేషన్ కల్పించడం తదితర అంశాలు ప్రస్తావించడం జరిగింది. ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లా డుతూ మాజీ సైనికుల న్యాయమైన హక్కు లను అభ్యర్థులను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి సానుకూలంగా స్పందించి పరిష్కరించే విధంగా అసెంబ్లీలో మీ సమస్యలపై మాట్లాడుతానని సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇవ్వడం జరిగింది. సంఘాని ప్రభుత్వం తరపున కొంత స్థలం ఇస్తామని మాజీ సైనికుల కూటమి ప్రభుత్వం అండగా ఉంటుందని అన్నారు.

, ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ సురపనేని చిన్ని తెలుగుదేశం సీనియర్ నాయకులు సూర్యదేవర రంజిత్ కుమార్ బిజెపి నాయకులు పి. మురళీకృష్ణ బి ముత్యాలరావు తాసిల్దార్ శ్రీ ఎం దుర్గాప్రసాద్ సంఘం వైస్ ప్రెసిడెంట్ బి రాజేశ్వరరావు, సెక్రటరీ వి .తాతారావు ట్రెజరర్ వి వేణుగోపాల్ మెంబర్స్ డివివి ప్రసాద్, కే దామోదర్, పి కోటేశ్వరరావు మరియూ కె వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# జనసేన కార్యకర్త కుటుంబానికి అండగా జనసేన పార్టీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు : కొవ్వూరు మండలం ఐపంగిడి గ్రామంలో యాక్సిడెంట్లో మరణించిన జనసేన పార్టీ క్రియాశీల సభ్యుడు అడపా శ్రీనివాస్ కుటుంబానికి జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఆర్థిక సాయాన్ని అందజేశారు.కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలంఐ. పంగిడి గ్రామలో జనసేన పార్టీ అభిమాని, జనసేన పార్టీ కి ఐ.పంగిడి గ్రామలో తన వంతు పార్టీ ఎదుగుదలకి పవన్ కళ్యాణ్ మీద ఇష్టం తో పార్టీ కోసం పనిచేసిన జనసైనుకుడు అడపా శ్రీనివాస్ ఈ సంవత్సరం మార్చ్ నెలలో యాక్సిడెంట్ లో మరణించడం జరిగిందిజనసేన పార్టీ క్రియశీలక సభ్యత్వం ఉండటం వల్ల ఆ కుటుంబానికి అండగాజనసేన పార్టీ ఇన్సూరెన్స్ 5 లక్షల రూపాయలు చెక్ ను ఆదివారం మంగళగిరి లో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి, ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు చేతుల వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. జనసేన నాయకులు చౌటుపల్లి శివ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల బాగు కోసం ప్రథమంగా ఆలోచిస్తారని కార్యకర్తలకు అండ గా ఉంటారని అన్నారుఈ కార్యక్రమం లో జనసేన పార్టీ నియోజకవర్గం సీనియర్ నాయకులు చౌటిపల్లి శివ ఉంగరల సతీష్, జనసేన పార్టీ సీనియర్ బీసీ నాయకులు డిఎన్ఎల్ ప్రసాద్, పేపకాయల వీరన్న, చౌటిపల్లి రాంబాబు, తెలిగరెడ్డి గణేష్ అగ్గు, మావూదూరి రాజు, తోట గణేష్, వేమన వీరన్న పాల్గొన్నారు



# 25 సంవత్సరాల రైతుల కలకు మోక్షం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఉన్న పుంత రోడ్డు(ఏలూరు జిల్లా గూటాల, తూర్పు గోదావరి జిల్లా తాడిపూడి గ్రామాల సరిహద్దు) దయనీయ స్థితిలో ఉండడంతో అదే గ్రామానికి చెందిన తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, సొసైటీ అధ్యక్షులు నామ వెంకట సుబ్బారావు (కొండబాబు) కృషితో జడ్పీ నిధులనుండి 10 లక్షల వ్యయంతో గ్రావెల్ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు..తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామంలో ఉన్న గూటాల, తాడిపూడి గ్రామాల సరిహద్దు పుంత రోడ్డు గత 25 సంవత్సరాల నుండి పెద్ద పెద్ద గోతులతో దుర్భర స్థితిలో ఉండడంతో ఇరు గ్రామాల ప్రజలు అనేక ఇబ్బందులు పడేవారు..రైతులు పొలాలకు వెళ్లాలన్నా ఈ మార్గం ద్వారనే అనేక అవస్థలు పడుతూ వెళ్లవలసి వచ్చేది.రెండు జిల్లాల సరిహద్దు రోడ్డు కావడ ంతో.. ఎవరికివారే.. యమునాతీరే.. అన్న ట్టు ఉండేది ఈ రోడ్డు పరిస్థితి అయితే ఇరు గ్రామ రైతులు,ప్రజలు కష్టాన్ని చూసిన తాడిపూడి గ్రామనికి చెందిన నామవెంకట సుబ్బారావు (కొండబాబు) కొవ్వూరు నియోజకవర్గ ఎమ్మెల్యే,పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే,సంబంధిత అధికారులు సహ కారంతో జిల్లా పరిషత్ నిధుల నుండి 10లక్షల వ్యయం తో గ్రావెల్ రోడ్డు పనులకు ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా గ్రామ రైతులు మాట్లాడుతూ..గూటాల గ్రామం వెళ్లాలన్న, మా పొలంలోకి వెళ్లాలన్న 25 సంవత్సరాల నుండి ఇదే దారి గుండా అనేక వ్యాయాప్రాయాలు పడుతూ వెళ్లే వాళ్ళమని



కొండబాబుగారి కృషితో రోడ్డు పూర్తయితే ఆయనకు రుణపడి ఉంటామన్నారు ఇలాంటి నాయకుడు ప్రతి గ్రామంలో ఉండాలని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు సిద్ధన రాధాకృష్ణ, నామ సురేంద్ర, తిరుమల శెట్టి సత్యనారాయణ, చెన్నా శ్రీనివాస్,వీరిశెట్టి రాంబాబు, చింతపల్లి బుజ్జి, గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు తిరుమలశెట్టి శ్రీనివాస్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# మాజీ సర్పంచ్ మరణం

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు మండలం ఐపంగిడి దేచర్ల గ్రామ మాజీ సర్పంచ్ యేళ్ళ చంటమ్మ ఆదివారం మరణించారు సర్పంచ్ గా చంటమ్మ గ్రామ అభివృద్ధికి అనేక కార్యక్రమాలు చేశారు ప్రభుత్వం వారి అభివృద్ధి కార్యక్రమాలు గుర్తించి 2021 సంవత్సరంలో నిర్మల గ్రామీణ పురస్కార అవార్డు అప్పటి రాష్ట్రపతి ప్రతిభాపాటిల్ చేతులు మీదగా అందుకున్నారు . వారి మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించిన తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు మరియు ఏఎంసి డైరెక్టర్ జొన్న బాలకృష్ణ గ్రామ కమిటీ అధ్యక్షులు బొల్లా నాగరాజు యూనిట్ ఇంచార్జ్ పాలడుగుల శ్రీనివాస్ జనరల్ సెక్రెటరీ చౌటుపల్లి వీర్రాజు మరియు పంచాయతీ సర్పంచ్ గోసాల నాగార్జున ఉపసర్పంచ్ ఉప్పులూరి నానాజీ సెక్రెటరీ దాసరి ముత్యం మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



# జనసైనికుల కుటుంబాలకు భరోసాగా జనసేన పార్టీ

**కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి**

తాళ్లపూడి జనసేన పార్టీ కోసం నిస్వార్థంగా పనిచేస్తూ, ఇటీవల కాలంలో గోదావరి నదిలో ప్రమాదవశాత్తూ ప్రాణాలు కోల్పోయిన తాళ్లపూడి మండలం తాడిపూడి గ్రామానికి చెందిన క్రియాశీలక జన సైనికులు అనిశెట్టి పవన్ గణేష్, పడాల రామ్ దుర్గాప్రసాద్ కుటుంబ సభ్యులకు అండగా, వారికి భరోసాగా ఆదివారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాలయంలో ఒక్కొక్క కుటుంబానికి రు 5 లక్షల చొప్పున, రెండు కుటుంబాలకు రు 10లక్షల చెక్కులను జనసేన పార్టీ అధినేత, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆదేశాలతో జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రాణాలు కోల్పోయిన జనసైనికుడు అనిశెట్టి పవన్ గణేష్ తల్లి రజిని మాట్లాడుతూ..భౌతికంగా నా కొడుకు లేనప్పటికీ బ్రతికి ఉన్నప్పుడు మాట్లాడిన మాటలు పవన్ కళ్యాణ్ ని రూపంలో బ్రతికే ఉన్నాయన్నారు. ఆయన సిద్ధాంతాలకు అనుగుణంగా నేనుఒక జనసేన పార్టీ వీర మహిళగా పనిచేస్తాను అన్నారు. నా కొడుకు మరణించినప్పటినుండి మా కుటుంబానికి దగ్గరగా ఉండి మా కష్టాలలో పాలు పంచుకుని, ఈ చెక్కులు రావడానికి సహాయపడిన మాజీ ఎమ్మెల్యే టీవీ రామారావు తాడిపూడి గ్రామ జనసైని



కులు గొంతి వెంకట రమేష్ కృతజ్ఞతలు తెలిపారు. జనసేన నాయకులు గొంతి వెంకటరమేష్ మాట్లాడుతూ జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ కార్యకర్తల బాగు కోసం ప్రధానంగా ఆలోచిస్తారని కార్యకర్తలకు అండగా నిలుస్తారని అన్నారు ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు అడపాకల స్వామి శేఖర్ పాల్గొన్నారు.

# నేడు రచ్చమర్రి గ్రామంలో అన్నదాత సుఖీభవ కార్యక్రమం

**మంత్రాలయం నవంబర్ 23 (నీలగిరి వార్త)**



ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా సోమవారం రోజున మంత్రాలయం మండలం రచ్చమర్రి గ్రామంలో మంత్రాలయం టిడిపి ఇంచార్జ్ ఎన్.రాఘువేంద్ర రెడ్డి మరియు సంబంధిత వ్యవసాయ శాఖ అధికారులు,సచివాలయం సిబ్బంది, వివిధ శాఖల ప్రభుత్వ అధికారులతో కలిసి అన్నదాతల లబ్ధిదారుల ఇంటింటికి వెళ్లి కరపత్రాలను పంపిణీ చేసే కార్యక్రమంలో పాల్గొంటారు. కావున మండల ప్రజా ప్రతినిధులు మండల అధ్యక్షులు,ఎల్ఎల్సీ చైర్మన్, మార్కెట్ యార్డ్ చైర్మన్,నీటి సంఘాల అధ్యక్షులు,సొసైటీ చైర్మన్లు,రైతు సంఘం నాయకులు,గ్రామ అధ్యక్షులు,క్లస్టర్, బూతు, ఇన్చార్జీలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని టిడిపి ఇన్చార్జ్ రాఘువేంద్ర రెడ్డి తెలియజేశారు.

# శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి బంగారు చైన్ విరాళం

**మంత్రాలయం, నవంబర్ 23 (నీలగిరి వార్త)**

మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠానికి ఆదివారం ఉదయం విజయవాడ కు చెందిన హైకోర్టు న్యాయవాది దుర్గంపుడి వేణుగోపాల్ రెడ్డి, సుధారాణి దంపతులు బంగారు చైన్ ను శ్రీ మఠం మేనేజర్ వెంకటేష్ జోషి కి విరాళంగా అందజేశారు.బంగారు చైన్ ఎనిమిది గ్రాములు ఉందని,దిని విలువ సుమారు లక్ష రూపాయలు అని దాతలు తెలిపారు. వీరికి శ్రీ మఠం మేనేజర్ ప్రత్యేక దర్శన సదుపాయం కల్పించారు.వీరు ముందుగా గ్రామదేవత మంచాలమ్మను దర్శించుకుని కుంకుమార్చన, మహా మంగళారతి వంటి విశేష పూజలు చేపట్టారు.అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. వీరితోపాటు దాతల కుమారుడు గుణశేఖర్ రెడ్డి, కుమార్తె దేవి, నారాయణ,సూపరిడెంట్ అనంత పురాణిక్, వడ్డే నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో పాల్గొన్న వైసిపి నాయకులు

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి మండలం పెద్దేవం గ్రామంలో మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకంగా మాజీ ముఖ్యమంత్రివర్యులు వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వం మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఇచ్చిన పిలుపుమేరకు మాజీ జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షులు తోట రామకృష్ణ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ ఆదివారం పెద్దేవం గ్రామంలో జరిగింది కార్యక్రమం భాగంగా గ్రామంలోని ప్రతి ఇంటికి వెళ్లి సంతకాల సేకరిస్తూ నియోజకవర్గం ఇంచార్జ్ తలారి వెంకట్రావు కి మద్దతుగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.అని తోట రామకృష్ణ తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ తీగిరిపల్లి వెంకటరావు గ్రామ కమిటీ అధ్యక్షులు బొట్టు సుబ్బారావు కొవ్వూరు నియోజకవర్గంలో లీగల్ సెల్ అధ్యక్షులు కావాలా నాగేశ్వరరావు మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ శ్యామకురు సత్యనారాయణ ఎండపల్లి వీర వెంకట సత్యనారాయణ మండల ఎగ్జిక్యూటివ్ నెంబర్ ఇంటి నాగేశ్వరరావు వేము రామారావు మైలవరపు రాధాకృష్ణ బట్టు బాలాజీ లక్ష్మణ్ రాజేష్ రాజు వైసిపి కార్యకర్తలు పాల్గొన్నారు



# బాధితుడికి ఆర్థిక సాయం అందజేసిన రమణారావు

**అమలాపురం, నవంబరు 23 నిలగిరి వార్త**

ఉప్పలగుప్తం మండలం గోపవరం కు చెందిన కుంచే బాలాజీరావు కాలికి గాయమై ఆసుపత్రిలో శస్త్రచికిత్స చేయించుకుని ఇంటి వద్ద చికిత్స పొందుతున్నాడు. బాధితుడు బాలాజీ రావును ఆదివారం అమలాపురం అసెంబ్లీ నియోజకవర్గ వైసిపి సీనియర్ నాయకుడు,గుడ్ సీడ్ ఫౌండేషన్ ఫౌండర్ కుంచే రమణారావు పరామర్శించారు. బాధితుని వైద్యం నిమిత్తం రూ.10 వేలు చెక్కును బాలాజీకి రమణారావు అందజేసి త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా రమణారావుకు బాలాజీ అతని కుటుంబీకులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు సాధనాల శ్రీను,నక్కా సంపత్ కుమార్,నేరేడుమిల్లి శ్రీను,గంటా లక్ష్మీ ప్రసాద్,కుంచే బాబులు, విష్ణు, శేఖర్, చినబాబు,తాళ్ల దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# గాయపడ్డ విద్యార్థులకు ఆర్థికసాయం

## మానవత్వం చూపిన పూర్వపు విద్యార్థి సంఘం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

తాళ్లపూడి వేగేశ్వరపురం కే యస్ ఆర్ జి.హెచ్ స్కూల్ విద్యార్థినులపై బైక్ దూసుకెళ్లిన ఘటనలో తీవ్ర గాయాలపాలై చికిత్స పొందుతున్న ముగ్గురు విద్యార్థినులకు పూర్వ విద్యార్థిసంఘం తరపున బల్లిపాడు లో ఆదివారం ఆర్థిక సహాయాన్ని అందించారు. నిరుపేద కుటుంబాలకు చెందిన మేలిమి పోశమ్మ,గండి శ్రీ లక్ష్మి బోడపాటి ధరణి అనే విద్యార్థినులకు బలమైన గాయాలు తగిలి ఎముకలు విరగడంతో రెండు నెలలు మంచంమీదే గడపవలసి పరిస్థితి ఏర్పడింది.వారి ఆర్థిక పరిస్థితిని గమనించిన కే.ఎస్ ఆర్ జి హెచ్ స్కూల్ మరియు జూనియర్ కళాశాల పూర్వ విద్యార్థి సంఘం తరపున ఒక్కో కుటుంబానికి రూ పదివేల నగదు మూడువేలు ఖరీదు చేసే నిత్యావసరాలు అందించారు.పూర్వ విద్యార్థి సంఘం ప్రతినిధులు జయధ్వని ఎడిటర్ పరస రాధాకృష్ణ,అక్షర సిద్ధి స్కూల్ ప్రిన్సిపాల్ అడ్డాల డేవిడ్ రాజు,లెక్చరర్ మారిశెట్టి సత్యనారాయణ, శీర్ల ప్రసాద్ ఈ కార్యక్రమంలో బాధిత కుటుంబానికి



సాయాన్ని అందించారు.విద్యార్థినులకు ధైర్యాన్ని చెప్పారు. విద్యాసంస్థ ప్రాంగణంలో తరచుగా వాహన ప్రమాదాలు జరుగుతున్న విషయంపై దృష్టి సారించి నివారణా చర్యలు చేపట్టాలని పూర్వ విద్యార్థి సంఘం అధ్యక్షుడు ప్రొఫెసర్ కైగాల సుబ్బారావు విజ్ఞప్తి చేసారు..

# రైతన్న మీకోసం కార్యక్రమం

**కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి**

కొవ్వూరు సోమవారం నుండి ఈనెల 29 వరకు రైతు సేవా కేంద్రాల పరిధిలో రైతన్న మీకోసం వారోత్సవాలు నిర్వహించాలని నియోజవర్గ తెలుగుదేశం నాయకులు కార్యకర్తలతో కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆదివారం శాసన సభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు తెలియజేశారు. అన్నదాత సుఖీభవ పీఎం కిసాన్ రెండో విడత గా అమౌంట్ పడిన రైతులను నేరుగా ఇంటి ఇంటికి వెళ్లి ప్రతి ఒక్కరిని సందర్శించాలని జగన్మోహన్ రెడ్డి గత ప్రభుత్వంలో ప్రతి రైతుకు 20వేల రూపాయలు ఇస్తామని చెప్పి 13,500 రూ మాత్రమే ఇచ్చి రైతులను మోసం చేశాడని మన కూటమి ప్రభుత్వం ఇచ్చిన మాట తప్పకుండా రెండు విడతలుగా 14 వేల రూపాయలు రైతులు ఖాతాలో జమ చేసామని ఇంకా మిగిలిన 6 వేల రూపాయలు కూడా మూడవ విడతగా జమ చేస్తామని మన కొవ్వూరు నియోజకవర్గం శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు కొవ్వూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు తెలియజేశారు ఈ కార్యక్రమంలో కొవ్వూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు బేతిన నారాయణ తాళ్లపూడి మండలం అధ్యక్షులు సిద్ధ దుర్గాప్రసాద్ జనసేన పార్టీ తాళ్లపూడి మండల అధ్యక్షులు గంట కృష్ణ కొవ్వూరు మండల తెలుగు యువత అధ్యక్షులు జొన్న బాలకృష్ణ కొవ్వూరు మండల సోషల్ మీడియా అధ్యక్షులు సిరిబొమ్మల నరేష్ దొమ్మేరు గ్రామ కమిటీ అధ్యక్షులు మురమళ్ళ సత్యనారాయణ మూర్తి కలగారా రంగారావు గారపాటి




రామకృష్ణ అగ్రికల్చర్ ఏవో మరియు కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# భారతీయ తాత్వికంలో 'బౌద్ధమతం' ప్రాపంచికత

## బౌద్ధం హేతు భౌతికవాద భావనలు

బౌద్ధం హేతువాద భావనలపై నిర్మించబడింది. బౌద్ధం పూర్తిగా భౌతిక వాదంపై నిలబడింది. మాయలను, అతీంద్రియ శక్తులను పూర్తిగా నిరాకరించింది. మానవతీతమైన దైవశక్తిని తిరస్కరించింది. మానవుని కేంద్రంగా చేసుకొని సమాజం సజావుగా నడవడానికి మనిషి ఆనందంగా జీవించడానికి ఒక ప్రాపంచిక దృక్పథాన్నిఅందించింది బౌద్ధం. ఆత్మ, పరమాత్మ మోక్షం లాంటి విషయాలను పక్కన పెట్టింది. బహుజనుల హితం కోసం,బహుజనుల సుఖం కోసం ధర్మాన్ని బోధంచాలని బుద్ధుడు తన శిష్యులను కోరాడు.

### బౌద్ధం సమతా భావం

బౌద్ధంలో మరొక సుగుణం సమతాభావం.సమతా వాదం ఇరవై శతాబ్దంలో వచ్చిన భావన,బుద్ధుడు 3500 సంవత్సరాల క్రిందటే సమతావాద భావాలను ప్రవేశపెట్టాడు. స్త్రీ పురుషుల మధ్య తారతమ్యాలను గాని, పేదరికాన్నిగాని,అగ్రవర్ణ నిమ్నవర్గ మనే అంతరాలుగాని చూడలేదు. అలాంటి బేధభావాలు లేకుండా తన సంఘంలో చేరేవాందరిని సమానంగా చూశాడు. అందరిని చూడమన్నాడు. అందువల్లనే తాలి బౌద్ధాన్ని ఆదిమ కమ్యూని జమని చరిత్రకారులు భావిస్తారు.ఈ ప్రపంచం శాశ్వతం కాదని, ప్రపంచంలో ప్రతిదీ మార్పు చెందుతుందని బుద్ధుడు చెప్పాడు.ఈ విషయాన్నేమార్క్స ప్రపంచంలో మారనిదల్లా మార్పేనని చెప్పినాడు.కాకపోతే ప్రపంచంలోని ప్రతిమార్పు రెండు విరుద్ధశక్తుల ఘర్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని మార్క్స శాస్త్రీయ నిర్ధారణ చేశాడు. బుద్ధుడు చెప్పిన మార్పుప్రకారం పాత సమాజం మారి కొత్త సమాజం వస్తుందనే అర్థాన్ని బుద్ధుడు చెప్పినట్లుగా మనం అర్థంచేసుకోవచ్చు.

### మానవుని అసలైన లక్ష్యం మానవశక్తుల వికాసం.

ఈ లక్ష్యాన్ని బౌద్ధం మనకు అందిస్తుందనేది నిర్వివాదాంశం.మానవశక్తుల వికాసానికి బౌద్ధం మానసిక నైతికభావాలను పెంపొందించుటలో శ్రద్ధ వహించింది.బుద్ధుడు తన ధర్మాలన్నింటికి నైతికతను ప్రాతిపదికగాతీసుకున్నారు. ఒకరు వంద సంవత్స రాలు బ్రతికి వేల కొలది మూగ జీవులను దేవతలకు బలిచ్చినా,ఇదే ప్రేమతో ఒక్క జీవి ప్రాణాన్ని కాపాడిన ఫలితాన్ని అతనికి ఇవ్వలేవని బౌద్ధధర్మం చెపుతుంది. మనిషిని,అతని చెడు ఆలోచనలు, కుటిల చర్యలు మలినపరుస్తాయి.అంతేగాని కేవలం మాంసా హారం తినడం ద్వారా మలినమైపోదని బౌద్ధం స్పష్టం చేసింది. సరదా కోసం, బలికోసం, యుద్ధం కోసం జరిగే ప్రాణహానిని బౌద్ధం పూర్తిగా నిరాకరించింది.

దొంగత నాన్ని, దోపిడిని బౌద్ధం విషేధించింది. దోపిడిని వ్యతిరేకించింది. దురాశా పూరితమైన వ్యాపారలాభం, దురాక్రమణ చేసే సామ్రాజ్యవాదం, దొంగతనం, దోపిడీల కొనసాగింపే. తమ వ్యాపార లాభాల కోసం సంపన్న దేశాలు ప్రపంచీకరణను వర్ధమాన పేదదేశాలపై రుద్దోచుకుంటున్నాయి.దీనిని బౌద్ధం ముందు నుంచి వ్యతిరేకిస్తూ వస్తోంది. కాకపోతే బౌద్ధ దేశాలుగా ఉన్న థాయ్ లాండ్,శ్రీలంకమొదలైన దేశాలు ప్రపంచీకరణ దోపిడిని ప్రతిఘటించకపోవడం శోచనీయం.

### అక్రమ సంబంధాలు అనర్ధదాయకం

అక్రమ సంబంధాలు అనర్ధదాయకమని బౌద్ధమే గాక అన్ని మతాలు చెప్పినాయి. మత ధర్మాలు ఎంతోఘోషించినా అక్రమ సంబంధాలు నేడు సర్వవ్యాపితమైపోయాయి. మానవ సంబంధాలన్ని డబ్బు సంబంధాలుగా మారిపోవడమే దీనికి కారణం. పెళ్ళిళ్ళు ప్రేమ,ఆప్యాయత, అనురాగం అనే పునాదులపై కాకుండా కట్నకానుకలు,కుల సంబంధమైన, మతపరమైన పునాదులపైన జరుగుతుండడమే ఈ అక్రమ సంబంధాలకు కారణం. మానవాళి మనుగడవివాహం ప్రధాన లక్ష్యం. ఈ లక్ష్యం కోసం భాగస్వామి ఎంపికలో ఆరోగ్యం, ఆలోచన, హృదయస్పందనకు నేడు చోటు లేకుండా పోయింది. స్వాములు, బాబాలు చేసే లైంగిక కార్యకలాపాలు ధర్మ ప్రవర్తకులను నివ్వెర పరుస్తు న్నాయి. ధర్మ మార్గంలో నడిచేవా రందరూ ఆమోద యోగ్యమైన సెక్సును పాటించడం అవసరమని బౌద్ధం చెప్పింది. మత్తు పదార్థాలను సేవించ రాదని చెపుతుంది. బౌద్ధం.భారతదేశంలో సంపూర్ణ మద్యపాన నిషేధాన్ని పాటించినవారు బౌద్ధులే. నేడు మద్యాన్ని ప్రభుత్వాలే ఒక ఆదాయవనరుగా భావించి విపరీతంగా లక్ష్యాలను నిర్ణయించుకొని మద్యాన్ని విక్రయిస్తున్నాయి. అలాగే చాలా బౌద్ధదేశాల్లో కూడా మద్యం విక్రయం అపారంగా ఉంది.ఇది ఎంతో విస్మయాన్ని కలిగించే అంశం. బౌద్ధం సమాజానికి, పాలకులకు సమానంగా ఈ ధర్మాన్నిచెప్పింది. సత్యాన్ని విదక్షణతో చెప్పు కాని ఎల్లప్పుడు సత్యాన్నే పలుకు,అమరత్వం కంటే సత్యాన్ని ప్రేమించు.నీకు ప్రమాదకరమైనా ఇతరులకు ప్రయోజనకరంగా వుంటే నిజాన్ని నిర్భయంగా చెప్పు' అని బౌద్ధ ధర్మం చెపుతుంది.మనుధర్మం మాత్రం 'కామ సుఖాల్ని పొందటానికి, బ్రాహ్మణుని రక్షణ కోసం అబద్దాలాడవచ్చని చెప్పింది'. వెయ్యి అబద్ధాలాడైనా వివాహం జరిపించమని చెప్పింది.ఇది నైతిక సూత్రాల ఉల్లంఘనే.

### బౌద్ధంలో లింగ వివక్షకు తావు లేదు

బౌద్ధంలో కుల వివక్షత లేదు, లింగ వివక్షత అసలేలేదు. స్త్రీలను పురుషులతో పాటు సమానంగా చూసింది బౌద్ధం. అలాగే బ్రాహ్మణునికి, చండాలునికి మధ్య ఉన్న తేడాలు కూడా బౌద్ధం చూడలేదు.బుద్ధుడు తాను చెప్పిన ధర్మానికి అనుగుణంగా తన బౌద్ధ సంఘంలోకి ఆంగులీమాలుడనే భయంకర నేరస్థుడ్ని,చండాల యువకుడుసునీతను,బెస్తవాడైన స్వాతిని,పశువుల కాపరి నందుని,



మంగలి ఉపాలిని చేర్చుకున్నాడు. అలాగే నాట్య కళాకారిణి ఆమ్రపాలిని, వ్యభిచారిణి విమలను, బానిసకూతురు పూర్ణను,వేటగాని కుమార్తె రంపాను తన బిక్షుణి సంఘంలో చేర్చుకున్నాడు. బౌద్ధ దేశాల్లో స్త్రీలకు ఎలాంటి ఆంక్షలు లేవు. శ్రీలంకలో స్త్రీలకు స్వేచ్ఛ, సమానత్వాలు చాలాకాలం నుంచే వున్నాయి. థాయిలాండ్ లో స్త్రీలు అనేక సామాజిక కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటున్నారు. ఇది బౌద్ధం అందించిచన గొప్ప సుగుణం.మన దేశంలో బౌద్ధ ప్రభావం అంతరించడం వల్ల నిచ్చెనమెట్ల కులవ్యవస్థ,లింగవివక్ష ఇంకా కొనసాగుతూనే ఉన్నాయి.

### మానవ జీవితం నైతికత

నైతికతకు అసలైన ప్రమాణం మానవ జీవితమే కావాలి. అంతేకాని వేదాల్లో చెప్పినారనో,స్మృతుల్లోచెప్పినారనో,నైతికతను నిర్ణయించరాదని బౌద్ధం చెపుతుంది.బౌద్ధంలో నైతికత వ్యక్తి కేంద్రమైనది. ఆచరణలో దాని ప్రతిఫలం పరోపకారం. ఇతరులను ప్రేమించటానికి, మనిషికి సహజాతంగా ఉన్న మానవీయ గుణాన్నిపెంపొందించటానికి నైతికత దోహదం చేస్తుంది. ప్రజ్ఞ,స్వేచ్ఛ, సౌంద ర్యంలో పరిపూర్ణత సాధించటమే మనిషి అంతిమ లక్ష్యం. బౌద్ధంలోని ఆదర్శ మానవత్వం మనిషిలో ఇలాంటి గుణాలను ప్రేరేపిస్తుంది. మనం చనిపోవటం ఖాయం.కాబట్టి తిని తాగి సుఖాలు అనుభవించుదామని భౌతికవాదులైన చార్వాకులుచెప్పేవారని ప్రాచీన గ్రంథాలు చెపుతున్నాయి.ఈ సుఖవాదాన్ని బౌద్ధం తిరస్కరించింది. నియమబద్ధ జీవితం ద్వారానే మనిషి సోమరితనాన్ని, కోపాన్ని, వదలి పెట్టగలడని బౌద్ధం చెపుతుంది. ఆత్మనిగ్రహం వస్తుంది.కోపంనశించి ప్రేమగా వుంటారు. అందరిచేత గౌరవింపబడతారు. ప్రపంచం ఏర్పడిన నాటి నుండి ప్రతిదీ ఒక పరిణామక్రమంలో జరిగింది. వానరుడు వరుడుగా మారే క్రమంలో మనిషి తనలోని జంతు లక్షణాలను ఒక్కొక్కదాన్ని వదులు కుంటూ నైతికతను జీవన సూత్రంగా చేసుకున్నాడు.సమాజంలోమంచి పనులు చేయడం ద్వారా దుఃఖవిముక్తి పొందడానికి మార్గాన్ని ఏర్పరచుకోవచ్చని బౌద్ధం చెప్పుతుంది.

### బుద్ధుడు సత్యానుసారం

బుద్ధుడు చెప్పిన కొన్ని సత్యాలసారం ప్రపంచంలో కనిపించే విషయాలను ఉన్నది ఉన్నట్లుగా చూడాలి.మన స్వంత ఆలోచనలను చొప్పించరాదు,ఆపాదించరాదు.దీనినే మనం వస్తుగత పద్ధతి అని అంటాం.